

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 222 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం, 12, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




# అరాచక శక్తుల ఆగడాలను అరికట్టాలి

## ఆడవాళ్లను టార్గెట్ చేస్తున్న అడ్డమైన వెధవలు



పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్న పద్ధతి మార్చుకొని బేవర్స్ గాళ్ళు

అడ్డు దారిలో వాట్సాప్ గ్రూపులు నిర్వహిస్తున్న వెధవలపై చర్యలు ఎక్కడ

సమాజంలో జరుగుతున్న రుగ్మతులపై పోరాటం ఎక్కడ

ఆడవాళ్లను అడ్డం పెట్టుకొని అవినీతి సొమ్ము సంపాదించే వాళ్ల సంఖ్య పెరిగిపోతుంది

మోసపు బతుకు మహా మోసం

ప్రతి ఇంట్లో అక్కలు,చెల్లెలు ఆడపడుచులు ఉంటారని మర్చిపోతున్న జంతుమూకలు

పుట్టుకలో పద్ధతి తప్పినోళ్ళే ఆడవాళ్లను వేధిస్తుంటారు

తెలుగు రాష్ట్రాల్లో పెరిగిపోతున్న మహిళల వేధింపుదారులు

క్రమశిక్షణ పద్ధతి తప్పుతున్న ఉద్యోగ వ్యక్తులపై కఠినంగా శిక్షలు విధించాలి

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)


తెలుగు రాష్ట్రాల్లో అవినీతి సొమ్మును దోచుకున్నటువంటి అధికార వ్యక్తులను ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. ముఖ్యంగా ప్రభుత్వ అధికారుల అవినీతిని ప్రశ్నించాల్సి వస్తున్న సందర్భాల్లో అవినీతి అధికారులు అరాచక శక్తుల కన్నా దారుణంగా తయారైపోయి ప్రశ్నిస్తున్న వ్యక్తులను వ్యక్తులలోని కుటుంబ సభ్యులను బలవంతంగా బయటకు లాగుతూ మహిళల వేధింపుదారులుగా చలామణి అవుతున్నారని అలాంటి వ్యక్తులు సమాజంలో బ్రతకడం కన్నా వ్యక్తిగతంగా జీవితాలను చాలించడం మేలని సూచించారు. మహిళలను వేధించడం చట్ట విరుద్ధమని తెలిసినప్పటికిని తెలుగు రాష్ట్రాల్లో మహిళా వేధింపుల కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయని మహిళలను తక్కువ చేసి చూడడం మహిళలను హీనంగా చూడడం మహిళలను అవమానపరచడం మహిళలను మానసికంగా వేధించడం అరాచక శక్తులు అవినీతిపరులు - మిగతా 2లో..

## మోడీ నేరుగా ప్రజలతోనే కనెక్ట్ అవుతారు

మధ్యలో ఇతరుల జోక్యం కోరుకోరు

మీడియాను దూరంగా పెట్టడంపై జర్నలిస్ట్ ప్రశ్న

విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ జవాబు



6

## కాలం తెచ్చిన కారుకు కాదు... కాంగ్రెస్ కరువు

గోదావరిలో నీళ్లు ఉన్నా ఉపయోగించుకోని దరిద్రం

కావాలనే నీటిని వృధాగా వదులుతున్నారు

మీడియా సమావేశంలో మరోమారు కెటిఆర్ విమర్శలు




7

## స్వర సామ్రాజ్ఞి ఎస్. జానకి కన్నుమూత

భారతీయ సంగీత ప్రపంచానికి పూడ్చలేని లోటు

జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్ బరిగెల శివ ప్రగాఢ సంతాపం

“ఆమె గానం తరతరాలకు చిరస్మరణీయం”



2

## కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచాలని ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాలు

గేట్లు మూస్తేనే నీరు ఎత్తి పోయడానికి అవకాశం

గేట్లు మూస్తే ప్రాజెక్ట్ కొట్టుకు పోతుందని హెచ్చరిక

ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఈటెల వ్యాఖ్యలు

బిఆర్ఎస్ నేతల సూచనలతోనే మాట మార్చిన ఈటెల

జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి అనుమతి తెస్తే అభ్యంతరం లేదు

ఈటెల, బిఆర్ఎస్ నేతలకే నిర్వహణ బాధ్యత అప్పగిస్తా

మీడిమయా సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# స్వర సామ్రాజ్ఞి ఎస్. జానకి కన్నుమూత

**భారతీయ సంగీత ప్రపంచానికి పూడ్చలేని లోటు**
**జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్ బరిగెల శివ ప్రగాఢ సంతాపం**
**"ఆమె గానం తరతరాలకు చిరస్మరణీయం"**

**హైదరాబాద్, 11 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

భారతీయ సినీ సంగీత ప్రపంచాన్ని తన అపూర్వమైన గాన మాధుర్యంతో దశాబ్దాల పాటు అలరించిన ప్రముఖ నేపథ్య గాయని ఎస్. జానకి మృతి పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర విషాదం నెలకొంది. ఆమె మరణం భారతీయ చలనచిత్ర సంగీత రంగానికి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది సంగీతాభిమానులకు తీరని లోటని జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్ బరిగెల శివ పేర్కొన్నారు. ఎస్. జానకి మరణం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన సంతాప సందేశంలో బరిగెల శివ మాట్లాడుతూ, దక్షిణ భారత సినీ సంగీత ప్రపంచంలో తన మధుర గళంతో చెరగని ముద్ర వేసిన గానకోకిలగా ఎస్. జానకి చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. పాత్రల భావోద్వేగాలకు అనుగుణంగా తన గాత్రంతో నవరసాలను ఆవిష్కరిస్తూ ఆమె ఆలపించిన ప్రతి గీతం శ్రోతల హృదయాలను తాకిందని, అందుకే ఆమె స్వరం తరతరాలకు చిరస్మరణీయంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో పాటు మొత్తం 17 భాషల్లో 50 వేలకుపైగా పాటలు ఆలపించి భారతీయ సంగీత చరిత్రలో అరుదైన అధ్యాయాన్ని సృష్టించారని గుర్తు చేశారు. నాలుగు జాతీయ చలనచిత్ర అవార్డులతో పాటు అనేక రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాలు, గౌరవ సత్కారాలు అందుకుని భారతీయ సంగీత ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. తెలుగు గాయని ప్రపంచ సంగీత వేదికపై ఇంతటి ఖ్యాతిని సంపాదించడం ప్రతి తెలుగు వ్యక్తికి గర్వకారణమని బరిగెల శివ పేర్కొన్నారు. ఆమె గాత్రం కేవలం పాటలకే పరిమితం కాలేదని, కోట్లాది మంది జీవితాల్లో భావోద్వేగాలకు ప్రతిరూపంగా నిలిచిందని అన్నారు. ఆమె ఆలపించిన పాటలు సంగీత ప్రియుల హృదయాల్లో ఎప్పటికీ మారుమోగుతూనే ఉంటాయని చెప్పారు. ఎస్. జానకి మరణం భారతీయ సంగీత ప్రపంచానికి పూడ్చలేని లోటని ఆవేదన వ్యక్తం చేసిన బరిగెల శివ, భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు జై భీమ్ సంస్థల తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె అందించిన సంగీత వారసత్వం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

**మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచాలని ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాలు**
**గేట్లు మూస్తేనే నీరు ఎత్తి పోయడానికి అవకాశం**
**గేట్లు మూస్తే ప్రాజెక్ట్ కొట్టుకు పోతుందని హెచ్చరిక**
**ప్రజలను తప్పదోవ పట్టించేలా ఈటెల వ్యాఖ్యలు**
**బిఆర్ఎస్ నేతల సూచనలతోనే మాట మార్చిన ఈటెల**
**జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి అనుమతి తెస్తే అభ్యంతరం లేదు**
**ఈటెల, బిఆర్ఎస్ నేతలకే నిర్వహణ బాధ్యత అప్పగిస్తా**
**మీడిమయా సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,జులై11(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. శనివారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ నేతలు, ఎంపి ఈటెల చేస్తున్న ప్రకటనలు దారుణమని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన నివేదిక, ఆదేశాల మేరకు తాము నడుచుకుంటున్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో పలుకుబడి ఉన్న బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి, ఎన్‌డిఎస్‌ఎ ఆధ్వర్యంలో కాళేశ్వరం నీటిని ఎత్తి పోస్తే తమకు అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఎన్‌డిఎస్‌ను కలసి నీటిని ఎత్తి పోసేందుకు అనుమతి తెస్తే అందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండబోదన్నారు. ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాల మేరకు మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచామని అన్నారు. మేడిగడ్డ గేట్లు మూస్తేనే కన్నెపల్లి వద్ద పంపులు నడపడానికి వీలుంటుంద న్నారు. అలా కాకుండా పారుతున్న నీటని ఎత్తిపోయడం సాధ్యం కాదన్నారు. ఇకపోతే పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నామని చేస్తున్న ఆరోపణలపైనా సిఎం మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసుకునే వరకు పట్టిసీమను కట్టుకున్న విషయం ఆనాటి మంత్రి హరీష్ రావుకు తెలియదా అన్నారు. కావాలనే బురదజల్లే ప్రయత్నాలు చేయడంపై మండిపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నీటిని ఎత్తి ప ఓయడం కుదరదని సిఎం తేల్చారు. ఒకవేళ గేట్టు మూస్తే భద్రాచలం వరకు ముంపు తప్పదని ఎన్‌డిఎస్‌ఎ తెలిపిందని అన్నారు. కేసీఆర్ హయాంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభించాక, కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరించాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్దాలు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అరాచక శక్తుల ఆగడాలను అరికట్టాలి

మొదటి పేజీ తరువాయి

పనిగా పెట్టుకుంటున్నారని తెలిపారు. ఇరు రాష్ట్రాల్లో ప్రధాన ప్రభుత్వ శాఖల్లో అవినీతి అధికారులు అరాచక శక్తులుగా చలామణి అవుతూ పదవుల కోసం పాకులాడుతూ ప్రభుత్వ సొమ్మును ప్రజా సొమ్మును పందికొక్కుల మేస్తూ వాళ్ళ అవినీతికి వాళ్ళ అరాచకాలకు అడ్డొస్తున్న వ్యక్తులపై కిరాతకంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.అడ్డదారి మార్గాలను ఎంచుకోవడంలో అవినీతిపరులను మించినోడు ఈ లోకంలో లేడు అనేది సమాజంలో స్పష్టంగా అర్థం అవుతుందని తెలిపారు.స్త్రీ జాతిని గౌరవించాలనే కనీస ఇంకిత జ్ఞానం లేని వెధవలంతా పనికట్టుకొని మహిళలపై వేధింపులకు పాల్పడుతున్నారని ప్రతిరోజు దినచర్యలో భాగంగా ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు పదుల సంఖ్యలో మహిళలను వేధించనిదే ఆనందాన్ని ఆస్వాదించలేమనే మూర్ఖపు స్వభావం కలిగిన వ్యక్తులు ఎక్కువైపోతున్నారని అలాంటి వాళ్ళ భరతం పట్టడానికి పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన కార్యాచరణలతో ముందుకు వెళుతుండగా అరాచక శక్తులందరూ, అవినీతిపరులందరూ,మహిళా వేధింపుదారులుగా చలామణి అవుతున్న సందర్భంగా అధికార హోదాలను అడ్డం పెట్టుకుంటున్నారని హెచ్చరించారు.ప్రభుత్వ శాఖలలోనైతే మహిళలను వేధించడానికి పనికట్టుకొని ముందుకు వస్తున్నారని ప్రతి ఇంట్లో అక్కలు, చెల్లెలు మహిళలు ఉంటారని మరిచిపోతున్న మూర్ఖపు వెధవలె మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడడంతో పాటు మానసికంగా వేధిస్తూ మహిళా వేధింపుదారుల జాబితాలో ప్రథమ స్థానంలో నిలవడానికి బహు తాపత్రయపడుతున్నారని హెచ్చరించారు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే దుర్మార్గులు మద్యానికి బానిసలవుతూ డ్రగ్స్ కు బానిసలు అవుతూ, మాదకద్రవ్యాలకు బానిసలవుతూ మహిళలను కిరాతకంగా వేధించాలని కుసంస్కృతితో కూడిన బుద్ధిని మనసులో పెట్టుకొని మహిళల వెంటపడుతూ వేధిస్తున్నారని హెచ్చరించారు.సాధారణ మనుషులైతేనేమి,పలుకుబడి కలిగిన వ్యక్తులైతేనేమి,అధికార హోదాలో చలామణి కొనసాగించే వ్యక్తులైతేనేమి మహిళలను వేధించే దుర్బుద్ధి కలిగిన ప్రతి ఒక్కడు డ్రగ్స్ ను గంజాయిని స్వీకరించే వాళ్లేనని సమాజం అలాంటి వ్యక్తుల పట్ల మహిళలను ఎప్పటికప్పటికీ అప్రమత్తంగా ఉంచుతుందని గుర్తు చేశారు.మహిళలను ప్రత్యక్షంగానో, పరోక్షంగా హింసకు గురిచేస్తూ మానసికంగా వేధించే వ్యక్తులను, అరాచక శక్తులను పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నప్పటికిని చర్యలు తీసుకోవడంలో మాత్రం తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తున్నారని గుర్తు చేశారు.మహిళను వేధించే వ్యక్తులు సాధారణమైన వ్యక్తులైతే చర్యలు చురుగ్గా సాగుతున్నాయని మహిళలను వేధించే వ్యక్తులు అరాచకశక్తుల రూపంలోని బలవంతులైతే చర్యలు మరుగున పడుతున్నాయని హెచ్చరించారు. పదుల సంఖ్యలో కేసులు కలిగిన నేరస్తులు, క్రిమినల్ స్వభావం కలిగిన వ్యక్తులు వాళ్లకు ఉన్నటువంటి పలుకుబడి హోదాను వాళ్లకు ఉన్నటువంటి పైస సంపాదనను వాళ్ళు చేస్తున్న అవినీతి దోపిడిని అడ్డం పెట్టుకొని మహిళలను వేధించే పద్ధతులను మానుకోవడం లేదని సూటిగా నిలదీశారు.స్త్రీని భరతమాతగా గుర్తించే భారతదేశ వాసులు స్త్రీ జాతిని అవమానపరుస్తూ అవహేళన చేస్తూ మానసికంగా వేధిస్తున్న వాళ్లలాంటి పనికిమాలిన వెధవలు సమాజంలో లేరని నిరూపించుకోవడం కోసం ప్రతిరోజు తెగ ఉవ్విళ్ళూడుతున్నారని హెచ్చరించారు.

**జాతి బుద్ధుల్లో ఖ్యాతిగాంచుతున్నారు..**

మహిళలను అత్యంత హీనంగా వేధించే వ్యక్తులందరూ మహిళా వేధింపుల జాతి బుద్ధులను పాటిస్తున్నట్లుగా ఉభయ రాష్ట్రాల ప్రజలు భావిస్తున్నారని అలాంటి వ్యక్తులు పశువుల కన్నా హీనంగా ప్రవర్తిస్తున్నారని పైగా వాళ్లే సందర్భాలను బట్టి సక్కనోళ్ల లాగా నటిస్తున్నారని తెలిపారు.మనిషి బ్రతుకు సార్థకతను దెబ్బ తీసుకునే క్రమంలో మహిళల జోలికి వెళ్లకూడదని కనీస ఇంకిత జ్ఞానం లేకుండా బ్రతుకుతున్న వ్యక్తులు ప్రస్తుత సమాజంలో విపరీతంగా పెరిగిపోతున్నారని హేళన చేశారు.మహిళలను అనుకున్న స్థాయిలో వేధించకపోతే మనుషులం కానేరమనే స్థితిలో బ్రతుకుతున్న వ్యక్తుల పట్ల సమాజము చట్టము న్యాయస్థానము పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.నిజానికి మహిళలను వేధించే వ్యక్తులందరూ హైబ్రిడ్ జాతికి చెందిన వాళ్లేనని అలాంటి వాళ్లే ఆడవాళ్ళ జోలికి వెళ్తూ ఆడవాళ్లను మానసికంగా వేధించే పనులు పెట్టుకుంటారని కొంతమంది బహిరంగంగాను మరికొంతమంది చాటుమాటుగాను వేధింపు దాడులను ఎంచుకుంటున్నారన్నది నేటి కాలంలో స్పష్టంగా తెలిసిపోతుంది అన్నారు.మనిషి బ్రతుకు సమాజంలో ఎంత హీనమైపోతుందో తెలపడానికి జంతువులను కూడా పోల్చడం సబబు కాదేమోనని అనిపిస్తుందన్నారు.ఆర్థికంగా స్థిరపడ్డోలంతా మహిళలను వేధించడానికి డబ్బులు ఖర్చు పెట్టుకుని ముందుకు వస్తున్నారని అలాంటి వ్యక్తులు అరాచక శక్తులుగా ఎదగడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తూ సమాజం వాళ్లను మహిళా వేధింపుదారులుగా మహిళా వేధింపుల్లో అరాచక శక్తులుగా గుర్తించడానికి తెగ ప్రయాస పడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి చోటా మహిళల వైపు కన్నెత్తి చూడాలంటేనే ఉక్కుపాదం మోపే వ్యవస్థలు ఉంటుండగా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా చెలరేగిపోతూ పని కట్టుకొని మహిళలను వేధించే వెధవలను పోలీస్ అధికారులు కుక్కకన్నా హీనంగా తొక్కుతున్నారని హెచ్చరించారు.అక్రమ కేసులతో అక్రమ నిందలతో ఆడవాళ్లను వేధించే వ్యక్తులకు పుట్టగతులు ఉండవన్న సంగతి మర్చిపోకూడదన్నారు.అధికార దాహంలో దురహంకార హోదాలో అరాచక శక్తులవలె ప్రవర్తిస్తే సమాజం తప్పకుండా శిక్షిస్తుందని అలాంటి దుర్మార్గులు ప్రకృతి వైఫల్యాల్లో చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తు చేశారు.మహిళా వేధింపుదారులపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు విపరీతమైన దాడులు పెరిగిపోతున్నాయని,గుర్తుచేస్తూ గురు రాష్ట్రాల్లో కల్చర్ వ్యాపారాలను కొనసాగిస్తూ మహిళా శక్తిని తక్కువ చేసి చూపిస్తున్నారని స్త్రీ జాతిని గౌరవించలేని బ్రతుకు ఒక బ్రతుకేనా అంటూ హెచ్చరించారు.కరుడుగట్టిన నేరస్తులంతా మహిళలను పనిగట్టుకొని వేధిస్తున్నారని సమాజం బలంగా నమ్ముతుందన్నారు.కూలి పని చేసుకుని జీవించే మహిళల నుండి అధికార హోదాలో సమాజాన్ని ప్రభావితం చేస్తున్న మహిళల వరకు మహిళా వేధింపులు ఎక్కడ తగ్గడం లేదని ఏ స్థాయిలో ఉన్న మహిళలను వేధించాలనే బుద్ధి మాత్రం మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తులు చేసే పని లాగా చూడాలన్నారు.చట్టాలంటే భయం లేని వ్యక్తులు అసాంఘిక శక్తుల రూపంలో సుమారుగా 10 నుండి 15 సిమ్ములు వాడుతూ ఐదు నుండి పదుల సంఖ్యలో వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొని మహిళలను విచ్చలవిడిగా వేధింపులకు గురి చేస్తున్నారని అలాంటి వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం, ప్రభుత్వ యంత్రాంగం రవ్వంతైన చర్యలు తీసుకోకుండా ఉంటున్నందునే అసాంఘిక శక్తుల ఆగడాలు పెరిగిపోతున్నాయని అలాంటి మనుషులు మృగాల ప్రదర్శనను పాటిస్తున్నారని నిలదీశారు.చట్ట విరుద్ధమైన టువంటి మహిళ వేధింపుదారులను క్రూరంగా శిక్షించాలని హెచ్చరించారు. అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తున్న అరాచక శక్తులు ఆడవాళ్లను వేధించడం కూడా గొప్పతనంల అనుభూతిని పొందుతున్నారని తీవ్రంగా నిలదీస్తూ మహిళల పట్ల సభ్యతతో కూడిన ప్రవర్తన కనపరుస్తూ మహిళా జాతిని గౌరవించుకోవాలని ప్రతి స్త్రీలో మన తల్లినో మన సోదరినో మన కుటుంబ సభ్యులలోని మహిళలుగా గౌరవించుకోగలిగినప్పుడే తెలంగాణలో స్త్రీ జాతి పట్ల గౌరవప్రదమైన సాంప్రదాయాలను పెంపొందించుకోగలిగే ఆస్కారాలు ఎక్కువగా ఉంటాయని గుర్తుచేస్తూ అధికార హోదాలో అనధికార హోదాలో అవినీతి హోదాలో అక్రమ హోదాలో మహిళలను వేధించాలని చూస్తున్న ప్రతి వ్యక్తిని ప్రతి అసాంఘిక శక్తిని ప్రతి అరాచక శక్తిని గుర్తిస్తూ ఊహించని చర్యలు తీసుకోవాలని అలాంటప్పుడే సమాజంలో మహిళలకు మనం ఇచ్చే గౌరవం పెరుగుతుందని గుర్తు చేశారు.

# పీడీఎస్‌యూ జాతీయ అధ్యక్షుడిగా కె. నాగరాజు




కే నాగరాజు జాతీయ అధ్యక్షుడు...



ఈ విజయ్ కన్నా...జాతీయ ప్రధాన కార్యదర్శి..



జాతీయ కోశాధికారి కే. గణేష్...

**జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఇ. విజయ్ కన్నా..**
**కోశాధికారిగా కె. గణేష్**
**జాతీయ విద్యా విధానం, యూనివర్సిటీ ఎన్నికలపై కీలక తీర్మానాలు**

**హైదరాబాద్, జూలై 11 (జై భీమ్ న్యూస్)**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశంలో కొత్త జాతీయ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జూలై 10న దిల్‌సుఖ్‌నగర్‌లోని విద్యార్థి అమరవీరుల ప్రాంగణంలో జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్. కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 13 మంది సభ్యులతో కూడిన నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. జాతీయ అధ్యక్షుడిగా కె. నాగరాజు (ఆంధ్రప్రదేశ్), జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఇ. విజయ్ కన్నా (తెలంగాణ), జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎస్. కిరణ్ కుమార్ (ఆంధ్రప్రదేశ్), జాతీయ సహాయ కార్యదర్శిగా ఏ. సాంబ (తెలంగాణ), జాతీయ కోశాధికారిగా కె. గణేష్ (తెలంగాణ) ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎస్.ఎండీ. రఫీ (ఆంధ్రప్రదేశ్), కె. పవన్ కుమార్ (తెలంగాణ), రామేశ్వర్ గాయల్ (మహారాష్ట్ర), పి. సతీష్ (తెలంగాణ), పవన్ రాథోడ్ (మహారాష్ట్ర), జవ్వాజి గణేష్ (తెలంగాణ), రాచకొండ రంజిత్ (తెలంగాణ) ఎన్నిక కాగా, మరో కో-ఆప్షన్ సభ్యుడితో కలిపి మొత్తం 13 మందితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో పలు రాజకీయ, విద్యా సంబంధిత తీర్మానాలను ఆమోదించారు. నూతన జాతీయ విద్యా విధానం--2028ను రద్దు చేయాలని, నీట్ పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, యూనివర్సిటీల్లో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్ట్ శక్తుల జోక్యాన్ని వ్యతిరేకించాలని, ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించి విదేశీ, ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటును ప్రతిఘటించాలని, అలాగే దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేశారు. విద్యార్థి సమస్యలు, ఉన్నత విద్యలో తాజా పరిణామాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు పీడీఎస్‌యూ నూతన జాతీయ ప్రధాన కార్యదర్శి ఇ. విజయ్ కన్నా తెలిపారు.

# లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేత

జగిత్యాల,జులై11(జై భీమ్ న్యూస్): జగిత్యాల నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ ఎల్ రమణ శనివారం అందజేశారు. వివిధ కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కోసం జగిత్యాల నియోజకవర్గంలోని తొమ్మిది మంది దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంజూరైన లక్షా యాభైవేల రూపాయల చెక్కులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లబ్ధిదారులకు ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు కోరుకంటి రాము, తోట హరీశ్, మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, రాయికల్ మండలం ప్రధాన కార్యదర్శి కొండపల్కల రత్నాకర్ రావు, వొల్లాల గంగాధర్, గంగిపెల్లి వేణుమాధవ్, పెండెం గంగాధర్, చిరంజీవి, నందు నాయక్ పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై జూలై 14న కళాశాలల బంద్




**హన్మకొండ, 11 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ, దీనికి నిరసనగా జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్ని విద్యాసంస్థలను బంద్ చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపునిచ్చింది. ఈ విషయాన్ని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు తెలిపారు. వరంగల్ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఉన్నత విద్యను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో సుమారు రూ.11 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు చదువును మధ్యలోనే విరమించుకుంటున్నారని, వేలాది మంది తమ విద్యా ధ్రువపత్రాలు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితుల వల్ల విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గతంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి, ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా ఫీజులు విడుదల చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కులేనని, వాటిని ప్రభుత్వం దాతృత్వంగా చూపించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జూలై 14న నిర్వహించే రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, మేధావులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏబీవీపీ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు మదూరి సందీప్ రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూపల్లి దీపిక, విభాగ్ కన్వీనర్ ఆరిపెల్లి సుజిత్, జిల్లా కన్వీనర్ బెల్లం కార్తీక్, స్టేట్ హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్‌కుమార్, గుగులోత్ నవీన్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# డిటైన్ వాహనాలను వెంటనే క్లెయిమ్ చేసుకోండి

## లేని పక్షంలో అన్‌క్లెయిమ్డ్ వాహనాలుగా ప్రకటించి వేలం వేస్తాం: ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ

**కాజీపేట, 11 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన సీడీఓ సమావేశంలో డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన కేసులకు సంబంధించిన డిటైన్ వాహనాలపై సమీక్ష నిర్వహించినట్లు ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం 98 డిటైన్ వాహనాలకు సంబంధించిన కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అదేవిధంగా కోవిడ్-19 సమయంలో వివిధ కారణాలతో రోడ్లపై వదిలివేయబడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న సుమారు 100 వాహనాలను అప్పటి పోలీసులు స్వాధీనం చేసుకుని భద్రపరిచినట్లు ఆయన వెల్లడించారు. ఈ వాహనాల యజమానులు తమ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ), డ్రైవింగ్ లైసెన్స్, బీమా తదితర సంబంధిత పత్రాలను సమర్పించి కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో తమ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. వాహనాల క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఎస్ఐ బి. మంగ, హెడ్ కానిస్టేబుల్ జి. అర్జున్, కానిస్టేబుల్ బి. కుమారస్వామిలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహన యజమానులు ఈ ప్రత్యేక బృందాన్ని సంప్రదించి అవసరమైన ధ్రువపత్రాలు సమర్పిస్తే వాహనాలను అప్పగించే ప్రక్రియ చేపడతామని పేర్కొన్నారు. నిర్దేశించిన గడువులోగా ఎవరూ క్లెయిమ్ చేయని వాహనాలను అన్‌క్లెయిమ్డ్ వాహనాలుగా పరిగణించి చట్టపరమైన నిబంధనల మేరకు వేలం వేయనున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ హెచ్చరించారు. సంబంధిత వాహన యజమానులు ఆలస్యం చేయకుండా తమ వాహనాలను తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఫార్మసీ విద్యార్థులకు ఇండస్ట్రియల్ టూర్

## ఔషధ తయారీ ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన

**హైద్రాబాద్, 11 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్‌లోని సాయి పేరెంటరల్ ఫార్మాస్యూటికల్స్ పరిశ్రమకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ బీ.ఫార్మసీ నాలుగో సంవత్సరం విద్యార్థుల కోసం ప్రత్యేక ఇండస్ట్రియల్ టూర్‌ను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఫార్మసీ విభాగాధిపతి ప్రొఫెసర్ జనపరెడ్డి కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనకు ఆచార్య గాదె సమ్మయ్య నేతృత్వం వహించారు. మొత్తం 45 మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఔషధ పరిశ్రమలో జరిగే ఉత్పత్తి ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పర్యటనకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ రామ్ దన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విన్ సహకారం అందించారు. సాయి పేరెంటరల్ ఫార్మాస్యూటికల్స్ సంస్థ ప్లాంట్ హెడ్ కిషోర్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్లు, ఫార్ములేషన్ నిపుణులు, అలాగే అక్కడ పనిచేస్తున్న ఎం.ఫార్మసీ పూర్తిచేసిన ఉద్యోగులు విద్యార్థులకు పరిశ్రమలో ఔషధాల తయారీ, నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి ప్రమాణాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కళాశాల ప్రయోగశాలల్లో మిల్లీగ్రాములు, గ్రాముల స్థాయిలో జరిగే ఫార్ములేషన్ తయారీకి భిన్నంగా పరిశ్రమల్లో కిలోగ్రాముల నుంచి టన్నుల వరకు యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌గ్రిడియెంట్స్ (ఏపిఐలు), టాబ్లెట్లు, క్యాప్సుల్స్, సిరప్స్, ఎమల్షన్లు, సస్పెన్షన్లు, ఆయింట్‌మెంట్లు, క్రీములు తదితర ఔషధాలు ఎలా తయారవుతాయో విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. అలాగే ప్రతి దశలో నిర్వహించే క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు, భద్రతా ప్రమాణాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆచార్య గాదె సమ్మయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్, మధుమేహం, న్యూరోడిజెనరేటివ్, వైరల్, బ్యాక్టీరియల్ వ్యాధులకు కొత్త మందుల అన్వేషణలో తీవ్ర పరిశోధనలు జరుగుతున్నాయని, ఆ దిశగా విద్యార్థులు కూడా పరిశోధనల్లో భాగస్వాములు కావాలని సూచించారు. కొత్త మందుల ఆవిష్కరణతో పాటు ఇప్పటికే ఉన్న మందులను ప్రజలు సరైన విధంగా వినియోగించేలా అవగాహన కల్పించడం కూడా ఫార్మసిస్టుల బాధ్యత అని పేర్కొన్నారు. పరిశోధనలో డాక్యుమెంటేషన్, శాస్త్రీయ ఆధారాలు, చిత్తశుద్ధి, నైపుణ్యం, ఏకాగ్రత ఎంతో ముఖ్యమని తెలిపారు. ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మకోగ్నోసీ, ఫార్మకాలజీ, ఫార్మాస్యూటిక్స్ వంటి విభాగాల సమిష్టి కృషితోనే కొత్త ఔషధాల అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకమని, అందుకే వారిని “హిడెన్ డాక్టర్స్”, “ప్రైమరీ డాక్టర్స్” అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ టూర్‌ను విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జనపరెడ్డి కృష్ణవేణి, ఆచార్య గాదె సమ్మయ్యలకు విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జనపరెడ్డి కృష్ణవేణి, ఆచార్య గాదె సమ్మయ్య, డాక్టర్ సుజాత, మిస్టర్ శశిధర్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులతో పాటు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ రామ్ దన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విన్, సాయి పేరెంటరల్ ఫార్మాస్యూటికల్స్ చైర్మన్ కాశీల అనిల్ కుమార్, డైరెక్టర్ కుమార్, ప్లాంట్ హెడ్ కిషోర్ రెడ్డి, శ్రీమతి మమత, శ్రీమతి పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ఈ టూర్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



## జప్తు చేసిన ద్విచక్ర వాహనాలను వెంటనే తీసుకెళ్లండి: వరంగల్ ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి

**వరంగల్, 11 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కాజీపేట, వరంగల్, హన్మకొండ ట్రైసిటీస్ ప్రాంత ప్రజలకు వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. వివిధ కారణాలతో వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో జప్తు చేసి ఉంచిన ద్విచక్ర వాహనాల యజమానులు సంబంధిత వాహన పత్రాలతో పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి తమ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు లేదా ఇతర కారణాలతో జప్తు చేసిన వాహనాలు పోలీస్ స్టేషన్‌లో ఉన్నట్లయితే, వాటికి సంబంధించిన ఆర్‌సీ, బీమా, గుర్తింపు పత్రాలు తదితర అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించి వాహనాలను తీసుకెళ్లవచ్చని తెలిపారు. అయితే డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, పెండింగ్ చలాన్లు లేదా ఇతర కేసులు ఉన్న వాహనాల యజమానులు ముందుగా ఆయా కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించుకుని అనంతరం తమ వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. వరంగల్ ట్రైసిటీస్ పరిధిలోని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ స్టేషన్‌లో ఉన్న తమ వాహనాలను త్వరితగతిన స్వాధీనం చేసుకోవాలని వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కోడూరి సుజాత విజ్ఞప్తి చేశారు.



## మహా ఆదిసేవా సంస్థ ఆధ్వర్యంలో బీటెక్ విద్యార్థిని ఫైసీకి ల్యాప్‌టాప్ బహూకరణ



**హన్మకొండ, 11 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించే లక్ష్యంతో మహా ఆదిసేవా సంస్థ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలానికి చెందిన బీటెక్ విద్యార్థిని ఫైసీకి ఆర్థిక సహాయంగా ల్యాప్‌టాప్‌ను బహుమతిగా అందజేశారు. ప్రస్తుతం ఫైసీ హనుమకొండలోని కిడ్స్ కాలేజీలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి తోడ్పాటుగా ఈ ల్యాప్‌టాప్‌ను అందించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. హనుమకొండలోని హరిత హోటల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహా ఆదిసేవా సంస్థ సభ్యులు పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు. చదువులో మరింత ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంటే రమేష్, సీఐ అక్కనపల్లి ప్రవీణ్ కుమార్, ఎస్సై గోల్కొండ సదానందం, సేనుపల్లి కుమరయ్య, బిర్రు భాస్కర్, కందకట్ల హరిబాబు, దొంతుల శ్రీనివాస్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ఏసుదాస్, విద్యార్థిని ఫైసీతో పాటు ఆమె తండ్రి సంజు పాల్గొన్నారు. మహా ఆదిసేవా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు.

## ఆల్విన్ కాలనీ ఉమ్మడి డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా చిన్నగాలోల రాజు నియామకం

**కూకట్ పల్లి 11 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



భారతీయ జనతా పార్టీ శేర్లింగంపల్లి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షుడి గా చిన్నగాలోల రాజును అధిష్టానం నియమించింది. శుక్రవారం బీజేపీ పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనివల్లి శ్రీనివాస్ రెడ్డి రాజు కి నియామక పత్రం అందజేసి అయన మాట్లాడుతూ రాజు లాంటి యువనాయకులు డివిజన్ లోని పార్టీ నాయకులతో కలిసి మెలిసి పని చేస్తూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ లో బీజేపీ జెండా ఎగరవేయాలని తెలిపారు. పార్టీ లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం దక్కుతుందని వివరించారు.అధ్యక్షుడు గా నియమక పత్రం అందుకున్న అనంతరం రాజు మాటాడుతూ తన పై నమ్మకం ఉంచి పార్టీ ఇచ్చిన బాధ్యతను అప్పగించినందుకు అధిష్టాననానికి ధన్యవాదములు తెలిపి,తప్పకుండ నెరవేర్చి డివిజన్ లో బీజేపీ జెండా ఎగరడవేసేలా కృషి చేస్తానని తెలిపారు




## పదవీ విరమణ చేసిన హోంగార్డు జ్ఞానేశ్వర్‌కు ఘన సన్మానం





**వరంగల్, 11 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం హోంగార్డుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హోంగార్డు జ్ఞానేశ్వర్‌ను పోలీసు అధికారులు ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడుతూ శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, హోంగార్డు జ్ఞానేశ్వర్ తన సేవా కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉద్యోగ జీవితంలో సంపాదించిన అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. పోలీసు అధికారులు, సహచర సిబ్బంది జ్ఞానేశ్వర్ అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధికారులు జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. సతీష్, ఉదయ భాస్కర్, చంద్రశేఖర్, శ్రవణ్ కుమార్తో పాటు పోలీసు అధికారులు, హోంగార్డులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి






**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి లక్ష్యం - సాదాబైనామా పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే పంపిణీ, విద్యార్థులకు యూనిఫాంలపై జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు**

**హన్మకొండ, 11 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

భూ భారతి చట్టాన్ని విజయవంతంగా అమలు చేయాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. అయితే భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని పేర్కొన్నారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి, నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి సమర్థవంతమైన అమలుకు భూ రీ-సర్వే తప్పనిసరి అని నిపుణుల సూచనల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. రెగ్యులర్ సర్వేయర్లతో పాటు శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను సమన్వయంతో వినియోగించుకోవాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో చేపట్టిన పైలట్ రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమైనట్లు వెల్లడించారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాల్లో అత్యాధునిక సర్వే పరికరాలను కొనుగోలు చేసి అవసరమైన సిబ్బంది, మౌలిక వసతులు సమకూర్చాలని కలెక్టర్లకు ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తూ, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 కలిపి మొత్తం రూ.60 చెల్లిస్తామని, చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువు విధించి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా చేపడతామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పాలేరు నియోజకవర్గ ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల తొలి విడత నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అప్పగించి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు ప్రారంభించని చోట్ల బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను త్వరగా పూర్తి చేసి, గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో రీ-సర్వేను నవంబర్‌లోపు, రెండో విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన గుడిసెల కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. తొలి విడత నిర్మాణాలను వేగవంతం చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలను స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించి, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏడీఎస్-ఎల్ఆర్ నూర్సింగ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే సారంగపాణి, రాజనర్సయ్య, సర్వేయర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్లకు సాయంగా ఉండాలి

**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో బీఎల్‌ఏలు కీలక పాత్ర పోషించాలి: మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్**




**హన్మకొండ, 11 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ఓటర్లకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తూ, ఎన్యూమరేషన్ ఫారాల నింపడంలో వారికి అండగా నిలవాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్‌ఏలు) సూచించారు. హనుమకొండ 57వ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ బీఎల్‌ఏలతో శనివారం సాయంత్రం మాజీ కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి--సుధాకర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రతి ఓటరిని కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో పాటు ఎన్యూమరేషన్ ఫారాలు సక్రమంగా పూర్తి చేసేలా సహకరించాలని సూచించారు. 2002 ఓటరు జాబితాకు సంబంధించిన వివరాలపై ఓటర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని, ఆన్‌లైన్‌తో పాటు ప్రింట్ ఓటరు జాబితాల ద్వారా అవసరమైన సమాచారాన్ని అందించాలని తెలిపారు. 57వ డివిజన్ పరిధిలోని ప్రతి బూత్‌కు సంబంధించిన ప్రస్తుత పరిస్థితి, ఓటరు జాబితా సవరణల పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై బూత్ లెవల్ ఏజెంట్ల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రతి అర్హుడైన ఓటరికి సహాయం అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డివిజన్ ఇన్‌చార్జ్ దూలం వెంకన్న, బీఎల్‌ఏలు రవి యాదవ్, సందీప్ యాదవ్, బాషా, కృష్ణ, అనిల్ కుమార్, ప్రభాకర్, వెంకన్న, రఘోత్తంరెడ్డి, లింగారెడ్డి, రాజేందర్ రెడ్డి, సంతోష్ కుమార్, సమ్మయ్య, విష్ణు, సతీష్, రవి కుమార్, రాజమౌళి, పాషా, మంజూర్, పద్మావతి, రమేష్, స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ నాగన్న ఆశయాలను కొనసాగిద్దాం: పి.డి.ఎస్.యూ



**హన్మకొండ, 11 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజా పోరాటాలు, శ్రమజీవుల ఉద్యమాలు, విప్లవ సాంస్కృతిక రంగంలో తనదైన ముద్ర వేసిన అరుణోదయ నాగన్న జీవితం నేటి యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. హనుమకొండ పట్టణంలోని జార్జిరెడ్డి భవన్‌లో ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన అరుణోదయ నాగన్న చిత్రపటానికి శనివారం పి.డి.ఎస్.యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ. సాంబ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా రాజారాం గ్రామంలో జన్మించిన పరకాల నాగన్న విప్లవ ప్రజా పోరాటాల ప్రభావంతో ఉద్యమ జీవితాన్ని ప్రారంభించారని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో అమరుడైన పి.డి.ఎస్.యూ నాయకుడు శ్రీపాద శ్రీహరి త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పనిచేశారని చెప్పారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తొలి మహాసభ కార్యవర్గ సభ్యుడిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం చివరి శ్వాస వరకు ప్రజా సిద్ధాంతాలకే అంకితమైందన్నారు. విద్యార్థి, కార్మిక, రైతు ఉద్యమాలకు ఊపునిచ్చే ఎన్నో విప్లవ గీతాలను నాగన్న ఆలపించారని, ఉయ్యాలో జంపాల -- ఈ దోపిడి కూలదోయాల, విద్యార్థుల రక్తం చిందని పోరేలేదు, అలాగే తెలంగాణ ఉద్యమ సమయంలో జై జై బోలో తెలంగాణ వంటి పాటలతో ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. ఎన్నో నిర్బంధాలు, కష్టనష్టాలు ఎదురైనా ప్రజా సాంస్కృతిక ఉద్యమం నుంచి వెనక్కి తగ్గకుండా ప్రజల పక్షాన నిలిచిన అరుదైన కళాకారుడిగా నాగన్న చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. నాగన్న ఆశయాలను కొనసాగిస్తూ, ఆయన కలలుగన్న సమసమాజ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమాల్లో విద్యార్థులు చైతన్యవంతంగా భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్. రంజిత్, సహాయ కార్యదర్శులు మిశ్రిన్ సుల్తానా, జె. గణేష్, రాష్ట్ర నాయకులు అర్జున్, వంశీకృష్ణ, రాజు, వినోస్, రవి, సుమన్ తదితరులు పాల్గొని అరుణోదయ నాగన్నకు ఘనంగా నివాళులర్పించారు.

## కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు

**మరోమారు ప్రభుత్వంపై హరీష్ రావు ఆరోపణలు**

సిద్దిపేట,జులై11(జై భీమ్ న్యూస్): ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నది కాలం తెచ్చిన కరువు కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధితో తెచ్చిన కరువు అని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. గోదావరి నదిలో కావలసినన్ని నీళ్లు ఉన్నప్పటికీ, కేసీఆర్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఈర్ష్యతో కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను ప్రభుత్వం కావాలనే ఆన్ చేయడం లేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం తిమ్మాయ్ పల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట జిల్లా పెద్దమ్మ తల్లి రేవంత్ రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఎంతటి కరవు వచ్చినా రైతాంగానికి నీరందించేలా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, మోటార్లు ఆన్ చేస్తే రంగనాయక సాగర్ నిండి, సిద్దిపేట నియోజకవర్గంలోని దాదాపు 70 నుంచి 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో ఒక్క ఎకరం కూడా పండలేదని వెల్లడించిన ముఖ్యమంత్రి తిమ్మాయిపల్లి గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడితే అర్థమవుతుందని అన్నారు.

## రోడ్డుపై నేమ్ బోర్డులు ఉంచవద్దు

**కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న హెచ్చరిక**




**కాజీపేట, 11 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్, హనుమకొండ, కాజీపేట్ పట్టణాల ప్రజలు, వ్యాపార సంస్థల యజమానులు, చిరు వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న సూచించారు. వ్యాపార సంస్థల ముందు షాపు పేరుతో ఏర్పాటు చేసే నేమ్ బోర్డులు, ప్రచార బోర్డులు, స్టాండీలు లేదా ఇతర వస్తువులను రహదారులపై ఉంచడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు వాహనాల పార్కింగ్‌కు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. రోడ్లపై ఇలాంటి బోర్డులు ఉండటం వల్ల వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ప్రమాదాలకు కూడా అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి వ్యాపారి తన షాపుకు సంబంధించిన నేమ్ బోర్డులు, ప్రచార సామగ్రిని పూర్తిగా తన వ్యాపార ప్రాంగణంలోనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రహదారులు, ఫుట్‌పాత్‌లపై ఎట్టి పరిస్థితుల్లోనూ నేమ్ బోర్డులు లేదా ఇతర అడ్డంకులు ఉంచరాదని స్పష్టం చేశారు. ఇకపై నిబంధనలను ఉల్లంఘిస్తూ ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే వారిని ఉపేక్షించబోమని, సంబంధిత చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న హెచ్చరించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, రహదారులను ఆక్రమణలు లేకుండా ఉంచి సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థకు తోడ్పడాలని ప్రజలకు, వ్యాపారులకు కాజీపేట్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.




## గవర్నర్ ప్రశంసలు అందుకున్న కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థిని సంధ్యారెడ్డి

**వరంగల్, 11 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**






కాకతీయ విశ్వవిద్యాలయం ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ బయోటెక్నాలజీ విద్యార్థిని, ఎన్ఎస్ఎస్ బయోటెక్నాలజీ యూనిట్ వాలంటీర్ బారెడ్డి సంధ్యారెడ్డి తెలంగాణ గవర్నర్ ప్రశంసలు అందుకున్నారు. వికసిత్ భారత్ యువ పార్లమెంట్ (వీబీవైపి), వికసిత్ వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ (వివివిపి) ప్రతినిధులతో కలిసి హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో తెలంగాణ గవర్నర్‌ను ఆమె మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సంధ్యారెడ్డి సాధించిన విశిష్ట విజయాలను అభినందించిన గవర్నర్, వికసిత్ భారత్ యువ పార్లమెంట్‌లో ఆమె ప్రస్తావించిన "నారీ శక్తి వందన్ -- మహిళా సాధికారత" అంశంపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. యువత సమాజాభివృద్ధిలో, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. సంధ్యారెడ్డి మాట్లాడుతూ, దేశంలోని వివిధ రాష్ట్రాల యువతతో కలిసి పనిచేసిన అనుభవం తనలో "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ విలువపై మరింత విశ్వాసాన్ని పెంపొందించిందన్నారు. వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గవర్నర్‌తో జరిగిన సమావేశం తనకు మరింత స్ఫూర్తినిచ్చిందని, శాస్త్రీయ పరిశోధనలు, నాయకత్వ లక్షణాలు, సమాజ సేవ ద్వారా దేశాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎన్ఎస్ఎస్ బయోటెక్నాలజీ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాధికా తిప్పని మాట్లాడుతూ, సంధ్యారెడ్డి సాధించిన ఈ గౌరవం కాకతీయ విశ్వవిద్యాలయానికి గర్వకారణమని అన్నారు. బయోటెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ నిరంతర కృషి, సమర్థ మార్గదర్శకత్వం ఫలితంగానే లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసే అవకాశం పొందిన రెండో విద్యార్థిగా సంధ్యారెడ్డి నిలిచారని తెలిపారు. తెలంగాణలోని విశ్వవిద్యాలయాల బయోటెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్లలో ఇది మరో విశిష్ట విజయంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా బయోటెక్నాలజీ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సంధ్యారెడ్డికి అభినందనలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో.. నిర్లక్ష్యం సహించేది లేదు

**జూలై 14లోపు 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలి**

**తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**హన్మకొండ, 11 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి స్పష్టం చేశారు. శనివారం హనుమకొండ పట్టణంలోని గాంధీనగర్, అశోక్ కాలనీ, గోకుల్ నగర్, లష్కర్ సింగారం, లష్కర్ బజార్ తదితర ప్రాంతాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఎస్ఐఆర్ నమోదు ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) మాట్లాడిన కలెక్టర్, ఫారముల స్వీకరణ, వాటి డిజిటలైజేషన్ పురోగతి, పెండింగ్ వివరాలను స్వయంగా పరిశీలించారు. లష్కర్ బజార్ పరిధిలో డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో సంబంధిత బీఎల్ఓను మందలించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులను తప్పనిసరిగా పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 14వ తేదీలోపు ఎస్ఐఆర్ నమోదు ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు అందిన దరఖాస్తులను అదే రోజు డిజిటలైజ్ చేసి పెండింగ్ లేకుండా చూడాలని, పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని సూచించారు. డిజిటలైజేషన్ శాతం తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా స్థాయి అధికారులు స్వయంగా సందర్శించి ప్రతిరోజూ సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించి లక్ష్య సాధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు, ఐకేపీ ఏపీఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు, రిసోర్స్ పర్సన్ల సేవలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. సంబంధిత సిబ్బంది బీఎల్ఓలకు పూర్తిస్థాయిలో సహకరించి ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు ఓటు హక్కును కోల్పోకూడదని, ప్రతి అర్హ ఓటరిని గుర్తించి, వారి దరఖాస్తులను సకాలంలో స్వీకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయడం మనందరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. శని ఆదివారం ప్రత్యేక కార్యాచరణతో అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జనసేనలో చేరిన ఉద్యోగ సంఘాల నాయకుడు బత్తిని సత్యనారాయణ గౌడ్



**హైద్రాబాద్, 11 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వైద్య ఆరోగ్యశాఖలో మూడు దశాబ్దాలుగా ఫార్మాసిస్టుగా సేవలందిస్తూ, ఉద్యోగుల హక్కులు, ఫార్మాసిస్టుల సంక్షేమం, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకుడు బత్తిని సత్యనారాయణ గౌడ్ శనివారం అధికారికంగా జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర చేరికల కమిటీ సభ్యుడు, మాజీ వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకుని జనసేనలో చేరారు. ఈ సందర్భంగా బత్తిని సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, ఉద్యోగ బాధ్యతలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే తన జీవిత లక్ష్యమని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, ఫార్మాసిస్టుల హక్కులు, ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం గత 30 ఏళ్లుగా పోరాటాలు నిర్వహించినట్లు చెప్పారు. ఫార్మాసిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేసి, ఉద్యోగ అవకాశాల పెంపు, నిరుద్యోగ ఫార్మాసిస్టులకు ఉపాధి, ఫార్మసీ విద్యార్థుల సమస్యల పరిష్కారం, ఫార్మసీ రంగ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం, అవినీతిపై రాజీలేని వైఖరి, ప్రజా సమస్యలపై ఆయన చూపుతున్న చిత్తశుద్ధి తనను జనసేన వైపు ఆకర్షించాయని పేర్కొన్నారు. ప్రజాసేవ, ఉద్యోగుల హక్కులు, సామాజిక న్యాయం కోసం జనసేన వేదికగా మరింత సమర్థవంతంగా పనిచేస్తానని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రజా సంక్షేమం కోసం పార్టీ ఆశయాలకు అనుగుణంగా అంకితభావంతో పనిచేస్తానని బత్తిని సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు బత్తిని సత్యనారాయణ గౌడ్‌కు పార్టీలోకి స్వాగతం పలుకుతూ, ఆయనకు ఉన్న సుదీర్ఘ ప్రజా ఉద్యమాల అనుభవం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

## శ్రీ భద్రకాళి దేవస్థానంలో జూలై 15 నుంచి శాకంభరి నవరాత్రి మహోత్సవాలు

**మహోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన భద్రకాళి ఆలయ ఈవో రామక సునీత**



**వరంగల్, 11 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగరంలోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈ నెల జూలై 15 నుంచి 29 వరకు శాకంభరి నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు భద్రకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) రామక సునీత తెలిపారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి, కార్యక్రమాల పూర్తి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఈవో రామక సునీత మాట్లాడుతూ, ఆషాఢ శుద్ధ పాడ్యమి నుంచి ప్రారంభమయ్యే శాకంభరి నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం సుప్రభాత సేవ, సహస్రనామార్చన, అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, హోమాలు, నిత్యారాధనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి సంగీత కచేరీలు, ప్రత్యేక సేవలు నిర్వహించనున్నట్లు చెప్పారు. నవరాత్రి రోజులన్నింటిలో అమ్మవారిని వివిధ విశిష్ట అలంకారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు పేర్కొన్నారు. మహోత్సవాల్లో భాగంగా జూలై 15న సహస్ర కలశాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జూలై 29న శాకంభరి అలంకారం అత్యంత వైభవంగా చేపట్టి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూ లైన్లు, పారిశుద్ధ్యం, భద్రత, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాశీస్సులు పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ట్రస్ట్ సభ్యులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొని శాకంభరి నవరాత్రి మహోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## ఓటిటి సినిమాలకు కూడా సెన్సార్ షిప్

**తాజా పరిణామాలతో కేంద్రం యోచన**

న్యూఢిల్లీ,జూలై11(జై భీమ్ న్యూస్):భారతదేశంలో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ హాట్‌స్టార్ వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో వచ్చే సినిమాలు, వెబ్ సిరీస్‌లపై కేంద్ర ప్రభుత్వం నిఘా పెంచాలని చూస్తుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న సమాచార సాంకేతిక రూల్స్, 2021 స్థానంలో సరికొత్త కఠిన నిబంధనలను తీసుకురావడానికి కసరత్తులు జరుగుతున్నట్లు సమాచారం. ప్రస్తుత విధానం ప్రకారం, ఓటీటీ కంటెంట్‌ను థియేటర్లలో విడుదలయ్యే సినిమాల మాదిరిగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ముందస్తుగా పరిశీలించి ఎటువంటి సర్టిఫికేట్ ఇవ్వదు. ఇదంతా ఐటీ రూల్స్, 2021 పరిధిలోని డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్ ప్రకారమే నడుస్తోంది. దీనివల్ల ఆయా ప్లాట్‌ఫామ్‌లు తమ కంటెంట్‌ను వయస్సు ఆధారంగా విభజించి, కేవలం స్వీయ నియంత్రణ మాత్రమే పాటిస్తున్నాయి. అయితే, ఇటీవల కొన్ని ఓటీటీ సినిమాలు, వెబ్ సిరీస్‌లలో మితిమీరిన బోల్డ్ సీన్లు, బూతులు మరియు వివాదాస్పద రాజకీయ, సామాజికాంశాలు ఎక్కువవుతున్నాయనే ఫిర్యాదులు ప్రభుత్వానికి పెద్ద ఎత్తున అందాయి. తాజా ఉదాహరణగా, పంజాబీ నటుడు దిల్జీత్ దోసాంజ్ నటించిన 'సత్లుజ్' సినిమా నిలిచింది. ఈ చిత్రం థియేట్రికల్ విడుదల కోసం సెన్సార్ బోర్డ్ వద్దకు వెళ్లినప్పుడు ఏకంగా 120కి పైగా కట్స్ చెప్పారు. అందుకు నిర్మాతలు నిరాకరించి, నేరుగా ఓటీటీ వేదికపై విడుదల చేసినప్పటికీ, వివాదం రేగడంతో కేవలం 48 గంటల్లోనే ఆ సినిమాను తొలగించాల్సి వచ్చింది.

## విపత్తు వేళ అప్రమత్తతే ప్రాణరక్షణ

**జిల్లాలో ఎన్‌డీఆర్‌ఎఫ్ అవగాహన కార్యక్రమాలు**

**విజయవంతం చేయాలి: కలెక్టర్ డా. సత్య శారద**

**జూలై 11 నుంచి 20 వరకు జిల్లాలో**

**విపత్తు సంసిద్ధతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు**





**వరంగల్, 11 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తులు ఎప్పుడు సంభవిస్తాయో చెప్పలేమని, అలాంటి పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రజల్లో అవగాహనతో పాటు ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. జిల్లాలో 10వ బెటాలియన్ ఎన్‌డీఆర్‌ఎఫ్ (విజయవాడ) బృందం ఆధ్వర్యంలో జూలై 11 నుంచి 20 వరకు నిర్వహించనున్న సామాజిక అవగాహన, విపత్తు సంసిద్ధత కార్యక్రమాలపై శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని, వరదలు, అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి విపత్తులకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందానికి అవసరమైన సమాచారం, సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. విపత్తు సమయంలో సరైన శిక్షణ, సమయస్ఫూర్తితో వ్యవహరించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రజాప్రతినిధి ఈ నైపుణ్యాలను నేర్చుకోవాలని, జిల్లాలోని అన్ని మండలాలు, విద్యాసంస్థల్లో విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ కమాండర్ ఇన్‌స్పెక్టర్ దీపక్ కుమార్ నేతృత్వంలోని బృంద సభ్యులు కె. వెంకటేశ్వర్లు, ఐ. హరికృష్ణ, ఎస్. సతీష్ కుమార్ విపత్తుల సమయంలో స్వీయ రక్షణ, బాధితుల రక్షణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, సహాయక చర్యలు, ప్రాథమిక చికిత్స అందించే పద్ధతులపై ఆచరణాత్మక ప్రదర్శనలు నిర్వహించారు. తుఫానులు, వరదలు, భూకంపాలు సంభవించినప్పుడు భయాందోళనకు గురికాకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించడం, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించడం, అగ్నిప్రమాదాల సమయంలో మంటలను అదుపు చేసే విధానాలు, అగ్నిమాపక పరికరాల సక్రమ వినియోగంపై అధికారులు, సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, ఎన్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానసిక సమస్యలతో బాధపడుతున్న వృద్ధురాలు చెరువులో పడి మృతి



**హసన్‌పర్తి, 11 జూలై 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



హసన్‌పర్తి మండల కేంద్రంలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ వృద్ధురాలు చెరువులో పడి మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం, హసన్‌పర్తి గ్రామానికి చెందిన కోడూరి మీనయ్య భార్య రాజమణి (71) గత పదేళ్లుగా మానసిక సమస్యలతో బాధపడుతోంది. ఈ క్రమంలో శనివారం ఉదయం సుమారు 10 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. ఆమె ఎంతసేపటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో హసన్‌పర్తి పెద్ద చెరువులో రాజమణి మృతదేహం కనిపించడంతో బంధువులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న హసన్‌పర్తి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త కోడూరి మీనయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హసన్‌పర్తి సబ్ ఇన్‌స్పెక్టర్ డి. దేవేందర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు.

## పానీపూరీ రుచి చూసిన అశ్వినీ వైష్ణవ్

**హైదరాబాద్,జులై 1(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్‌లో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పానీ పూరి రుచి చూశారు. హెచ్ఐసీసీలో వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో కిషన్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలోని చాట్‌బండార్ వద్ద పానీ పూరి తిన్నారు. అనంతరం యూపీఐ ద్వారా రూ.175 అశ్వినీ వైష్ణవ్ చెల్లించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై దంపతులకు అవగాహన కల్పించాలి






**డీఎంహెచ్ఓ డా. ఏ. అప్పయ్య**

**హన్మకొండ, 11 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో శనివారం అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి సమావేశ మందిరంలో ఆర్ఎంఓ డాక్టర్ మంజుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచ జనాభా ప్రస్తుతం 830 కోట్లకు చేరుకోగా, 147 కోట్ల జనాభాతో భారత్ ప్రపంచంలోనే తొలి స్థానంలో ఉందని డా. అప్పయ్య తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవ నినాదమైన "పిల్లల మధ్య సరైన అంతరం ఉంటే కుటుంబాలు ఆరోగ్యకరంగా, సంతోషకరంగా ఉంటాయి" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడం, శారీరకంగా, మానసికంగా సంసిద్ధత వచ్చిన తర్వాతే గర్భధారణకు ప్రణాళిక రూపొందించడం, కొత్తగా వివాహమైన దంపతులు, మొదటి సంతానం కలిగిన కుటుంబాలకు కాన్పుల మధ్య కనీసం రెండు నుంచి మూడు సంవత్సరాల వ్యవధి ఉండేలా తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. తెలంగాణలో మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) 1.6కు చేరుకుందని, ప్రస్తుతం చాలామంది దంపతులు ఒకరు లేదా ఇద్దరు పిల్లలకే పరిమితమవుతున్నందున తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రసూతి ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ మంజుల మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో యుక్తవయసు యువత, వివాహితులు, గర్భిణులకు కౌన్సిలింగ్, వైద్య పరీక్షలు, ప్రసవ సేవలు, ప్రసవానంతర సంరక్షణతో పాటు తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రసవం అనంతరం ఆసుపత్రిలోనే పీపీ-ఐయూసీడీ అమర్చించుకునే అవకాశం కూడా ఉందన్నారు. డాక్టర్ ఎం. లక్ష్మీరెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు, కౌన్సిలింగ్ విధానాలపై వివరించారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించిన శ్రీమతి మౌనిక--మహేష్ దంపతులను సన్మానించి రూ.1,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అధిక సంఖ్యలో ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలు నిర్వహించిన డాక్టర్ ఎం. లక్ష్మీరెడ్డి, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల అమలులో విశేష ప్రగతి సాధించిన గోపాలపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజేందర్ రెడ్డి, ఫార్మసీ అధికారి సతీష్ కుమార్‌లను మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా, వైద్యాధికారి డాక్టర్ గీత, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, గణాంక అధికారి విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, దుర్గాబాయి దేశ్‌ముఖ్, రీచ్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బోర్‌వెల్ డ్రిల్లింగ్ పనుల్లో విషాదం

**కరెంట్ షాక్‌తో నలుగురు కార్మికుల దుర్మరణం**

**చెన్నై,జులై 11(జై భీమ్ న్యూస్):**

తమిళనాడులో విషాద ఘటన చోటుచేసుకుంది. చెంగల్పట్టు జిల్లా మామల్లపురంలో బోర్‌వెల్ తవ్వకాల సమయంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. శనివారం మామల్లపురం ఈస్ట్ కోస్ట్ రోడ్డులోని తమిళనాడు టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పెట్రోల్ బంక్ ఎదురుగా బోర్‌వెల్ డ్రిల్లింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సమయంలో డ్రిల్లింగ్ యంత్రం సమీపంలోని విద్యుత్ లైన్‌కు తాకినట్లు సమాచారం. విద్యుత్ తీగలకు డ్రిల్లింగ్ యంత్రం తగలడంతో ఒక్కసారిగా కరెంట్ ప్రవహించింది. అక్కడే పనిచేస్తున్న నలుగురు కార్మికులు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు, సహాయక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతుల వివరాలను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ ఘటనకి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించి, అవసరమైన సహాయక చర్యలు చేపడుతున్నారు.

## పవన్ కళ్యాణ్ భుజానికి శస్త్ర చికిత్స

**ముంబైలో ప్రఖ్యా వైద్యుల సమక్షంలో ఆపరేషన్**
**ప్రకటన విడుదల చేసిన డిప్యూటి సిఎం కార్యాలయం**

**అమరావతి,జులై 11(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శనివారం ముంబైలోని ఓ ఆస్పత్రిలో భుజానికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ప్రపంచ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ దిన్‌షా పార్థివాలా నేతృత్వంలోని వైద్యుల బృందం ఈ శస్త్రచికిత్సను నిర్వహించారని తెలిపారు. పవన్ కల్యాణ్‌కు రెండు భుజాల్లోనూ తీవ్రమైన రోటేటర్ కఫ్ గాయాలు ఉన్నట్లు నిర్ధారించారని చెప్పారు. రోటేటర్ కఫ్ చిరగడంతో పాటు, ఆయన కుడి భుజంలో అవల్షన్ ఫ్రాక్చర్ ఏర్పడటంతో ఓ పెద్ద శస్త్రచికిత్స అవసరమైందని అన్నారు. ఆయన కుడి భుజానికి చేసిన ఈ శస్త్రచికిత్స సుమారు మూడున్నర గంటల పాటు కొనసాగించారని.. ఈ సర్జరీ విజయవంతంగా పూర్తయిందని అధికారులు తెలిపారు. పవన్ కల్యాణ్‌ను ఆపరేషన్ అనంతరం రికవరీ గదికి తరలించారని అధికారులు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి అనస్థీషియా ప్రభావం నుంచి బాగా కోలుకుంటున్నారని చెప్పారు. చికిత్స అందిస్తున్న వైద్య బృందం నిశిత పర్యవేక్షణలో డిప్యూటీ సీఎం ఉన్నారని వెల్లడించారు. వీలైనంత త్వరగా శస్త్రచికిత్స చేయించుకోవాలని వైద్య నిపుణులు సలహా ఇచ్చారని అన్నారు. ముందుగా తన అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని, పవన్ కల్యాణ్ శస్త్రచికిత్స చేయించుకోవడానికి ముందే వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారని చెప్పారు. రెండు భుజాలకు ఒకేసారి శస్త్రచికిత్స చేయడంతో ఆపరేషన్ తర్వాత గణనీయమైన అసౌకర్యం, కదలిక పరిమితి ఏర్పడే అవకాశం ఉందని చెప్పారు. ఈ క్రమంలో వైద్య బృందం మొదట కుడి భుజానికి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించిందని డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ తగినంత కోలుకున్న తర్వాత ఎడమ భుజానికి శస్త్రచికిత్స చేయాలని ప్రణాళిక చేశారని అధికారులు తెలిపారు. ఆయన అవిశ్రాంత ప్రజా కార్యక్రమాలు, విస్తృత రాజకీయ పర్యటనలు, ఎన్నికల ప్రచారాలు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో నిరంతర సంభాషణల కారణంగా, 2016లో అయిన ఈ భుజం గాయాలు సంవత్సరాలు గడిచేకొద్దీ క్రమంగా తీవ్రమయ్యాయని వెల్లడించారు. నిరంతర నొప్పిని భరిస్తున్నప్పటికీ, ఉప ముఖ్యమంత్రి ఎలాంటి అంతరాయం లేకుండా తన అధికారిక బాధ్యతలను నిర్వర్తిస్తూ, ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటూనే ఉన్నారని అన్నారు. పవన్ కల్యాణ్ కోలుకోవడానికి సంబంధించిన మరిన్ని వివరాలు తగిన సమయంలో తెలియజేస్తామని డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

## గోదావరి జిల్లాలో రేపు చంద్రబాబు పర్యటన

**రైతులతో ముఖాముఖిలో పాల్గొననున్న బాబు**

**రాజమహేంద్రవరం,జులై 11(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 13న వరుసగా మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు. తూర్పు గోదావరి, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాల్లో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ గేటు పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సమస్యలు, సూచనలను స్వయంగా తెలుసుకోనున్నారు. అధికారిక షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 13న సోమవారం ఉదయం 10:25 గంటలకు గుంటూరు జిల్లా ఉండవల్లిలోని తన నివాసం నుంచి సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో బయలుదేరనున్నారు. ఉదయం 11 గంటలకు తూర్పు గోదావరి జిల్లా వేమగిరి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన 11:10 గంటలకు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్‌కు చేరుకుంటారు. అనంతరం ఉదయం 11:25 గంటలకు బ్యారేజ్ నంబర్-1 గేటు పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం తర్వాత 11:50 గంటలకు ఆత్రేయపురం మండలం పిచ్చుకలంక గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద రైతులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు, వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి వారికి దిశానిర్దేశర చేయనున్నారు. రైతులతో సమావేశం అనంతరం మధ్యాహ్నం 12:55 గంటలకు ముఖ్యమంత్రి తిరిగి వేమగిరి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. హెలికాప్టర్‌లో ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి బయలుదేరి వెళ్తారు. అక్కడ పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు సంబంధిత అధికారులతో సమావేశం కానున్నారు.

## ముగిసిన ప్రధాని మోడీ విదేశీ పర్యటన

**ఆక్లాండ్,జులై 11(జై భీమ్ న్యూస్):**

ప్రధాని నరేంద్ర మోదీ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో వారం రోజుల చరిత్రాత్మక పర్యటనను శనివారం విజయవంతంగా ముగించుకుని భారత్‌కు తిరుగు పయనమయ్యారు. పర్యటన చివరి రోజైన ఇవాళ, దాదాపు 40 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌లో పర్యటించిన తొలి భారత ప్రధానిగా మోదీ సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఈ పర్యటనలో ఇరుదేశాల సంబంధాలను 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికేందుకు న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ స్వయంగా విమానాశ్రయానికి రావడం విశేషం. దీనిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ.. 'ఈ పర్యటన ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేసింది. భాగస్వామ్యాలను దృఢపరిచింది. ఉమ్మడి భవిష్యత్తుకు పునాది వేసింది' అని పేర్కొంది.

## వియత్నాం బోటు ప్రమాదంపై సిఎం దిగ్భ్రాంతి

**ఎంబసీతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**హైదరాబాద్,జులై 11(జై భీమ్ న్యూస్):**

వియత్నాంలో జరిగిన బోటు ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధజత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మృతిచెందారనే సమాచారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. వియత్నాం పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు అక్కడ బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై సీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్రమాదంలో తెలుగువారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తెలుసుకోవాలని సీఎం సూచించారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశర చేశారు. బాధితులకు తమ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా కల్పించారు. బాధితుల కుటుంబాల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. 4 హెల్ప్‌లైన్ నంబర్లు విడుదల చేసినట్లు చెప్పుకొచ్చారు. సమాచారం కోసం వెంటనే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## ఘటనా స్థలిని పరిశీలించిన సిపి తరుణ్ జోషి

**నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు**
**సొంత భార్యా పిల్లను చంపడంపై సిపి అనుమానం**

**రంగారెడ్డి,జులై 11(జై భీమ్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన ఆరు హత్యల కేసుకు సంబంధించి ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి కీలక విషయాలను వెల్లడించారు. రాత్రి హత్య జరిగిందని తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. రెండు ప్రాంతాల్లో హత్యలు జరిగాయని పేర్కొన్నారు. మొదట షాబాద్‌లోని బాధితురాలి ఇంటికి రాత్రి 11 గంటల సమయంలో నిందితుడు రాజ్ కుమార్ వెళ్లాడని.. అక్కడ బాధితురాలి తల్లిని, నానమ్మను హత్య చేశాడని చెప్పారు. ఆ తర్వాత బాలికను నగర్‌కుంట దగ్గరకు తీసుకెళ్లి చెరువు దగ్గర హత్య చేశాడని సీపీ తరుణ్ జోషి తెలిపారు. ఆ తర్వాత ఇంటికి వెళ్లి తన భార్య, పిల్లలను చంపేశాడని పేర్కొన్నారు. అనంతరం రాజ్‌కుమార్ తన తల్లిదండ్రులకు కాల్ చేసి ఆరుగురిని చంపేశానని.. తాను కూడా చనిపోతున్నానని తెలిపాడన్నారు. తమకు సమాచారం రావడంతో ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాలను ఆస్పత్రికి తరలించామని తెలిపారు. రాజ్‌కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు. అతని కోసం ఏడు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని చెప్పారు. భార్యాపిల్లలను కూడా రాజ్‌కుమార్ చంపడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు. సొంత కుటుంబాన్ని ఎందుకు హత్య చేశాడన్నదే మిస్టరీగా మారిందన్నారు. షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలోని మైనర్ బాలిక (17) ఇంట్లోకి ప్రవేశించి, ఆమెను బలవంతంగా లాక్కెళ్లే క్రమంలో బాలిక తల్లి లక్ష్మి, నాయనమ్మ రుక్కమ్మ అడ్డుపడ్డారు. దీంతో వారిద్దరినీ కత్తితో పొడి చంపాడు. అనంతరం బాలికను దైవాలగూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు సమీపంలోని తీసుకెళ్లి పీకకోసి హత్య చేశాడు. శనివారం తెల్లవారుజామున తన ఇంటికి వెళ్లిన రాజ్‌కుమార్.. కట్టుకున్న భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్(4), దైవీక్షిత్(2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు. అనంతరం తండ్రి అరుణ్ కుమార్‌కు ఫోన్ చేసి అందర్నీ చంపేశానని.. తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని రాజ్ కుమార్ చెప్పాడు. దీంతో అరుణ్ కుమార్ వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

## షాబాద్ హత్యల ఘటన అత్యంత దారుణం

**ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫలమే అన్న కెటిఆర్**

**హైదరాబాద్,జులై 11(జై భీమ్ న్యూస్):**

పోక్సో కేసు పెట్టారనే కక్షతో రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. షాబాద్‌లో జరిగిన సంఘటన అతి దారుణమైంది. అందరం కూడా కలత చెందే ఒక దరిద్రమైన వార్త అని కేటీఆర్ అన్నారు. పోక్సో లాంటి ఘటన జరిగిన తర్వాత, ఒక మైనర్ బాలిక మీద అత్యాచారం జరిగిన తర్వాత వారికి బెయిల్ ఇవ్వడం.. బెయిల్ ఇచ్చే క్రమంలో న్యాయమూర్తుల దగ్గర ప్రభుత్వం తన వాదనలను పటిష్టంగా వినిపించకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని అనుకుంటున్నానని అన్నారు.. ఏ అమ్మాయి మీదైతే అత్యాచారం జరిగిందో.. అఘాయిత్యం జరిగిందో.. ఆ అమ్మాయి, కుటుంబసభ్యులు భయపడుతూ దయచేసి ఆ దుర్మార్గుడికి బెయిల్ ఇవ్వొద్దు అని చెప్తుంటే కూడా మీరు పెడచెవిన పెట్టి కోర్టులో న్యాయమూర్తికి సరిగ్గా నివేదించకపోవడం వల్ల ఈ దుర్మార్గం జరిగిందన్నారు. షాబాద్‌లో జరిగిన ఆరు హత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలు.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగిన హత్యలేనని కేటీఆర్ అన్నారు. ఈ ఆరుగురి హత్యకు కచ్చితంగా హోంశాఖ వైఫల్యం, నిందితుడికి బెయిల్ వచ్చేలా నిర్లక్ష్యంగా వాదించిన న్యాయవాదుల వైఫల్యమే కారణమన్నారు. రేవంత్ రెడ్డి కచ్చితంగా సమాధానం చెప్పాలి. ఇట్లాంటి దుర్మార్గులకు బెయిల్ ఎందుకు ఇస్తున్నరు. ఏ కారణం చేత వాళ్లకు బెయిల్ ఇచ్చి ఈ మానవ మృగాలను సమాజంలోకి మీరు వదులుతున్నారు. ఎవరు బాధ్యులు..? అని కేటీఆర్ అడిగారు. ఓ ఆడపిల్ల తండ్రిగా అడుగుతున్నా.. ఎంత బాధ అవుతది.. అఘాయిత్యం జరుగడమే ఘోరమంటే.. అఘాయిత్యం జరిగిన తర్వాత పబ్లిక్‌గా వచ్చి చెప్పుకోవడమే భయంకరమైన పరిస్థితి అంటే దాని మీదికెళ్లి ఇవాళ ఆ మానవ మృగాలకు బెయిళ్లు ఇచ్చి వాళ్ల పలుకుబడి, డబ్బులను ఉపయోగించుకొని అఘాయిత్యాలు చేస్తుంటే సిగ్గులేకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నోరు మూసుకుని కూర్చుని.. ఏ ధైర్యంతో రేపటి రోజున ఆడపిల్లలు ఏమన్నా జరిగితే బయటకు వచ్చిఫిర్యాదు చేస్తరని ప్రశ్నించారు. తల్లిదండ్రులు భయపడరా..? సిగ్గుండాలి ఈ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి అని ఫైర్ అయ్యారు.

## మోడీ నేరుగా ప్రజలతోనే కనెక్ట్ అవుతారు

**విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ జవాబు**

**ఆక్లాండ్,జులై 1(జై భీమ్ న్యూస్):**

ప్రస్తుతం మూడు దేశాల పర్యటనలో భాగంగా న్యూజిలాండ్‌లో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పొలిటికల్ కమ్యూనికేషన్ స్టైల్‌పై అంతర్జాతీయ మీడియా నుంచి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. భారత రాయబార కార్యాలయ అధికారులతో జరిగిన ఓ ముఖాముఖి సమావేశంలో, ఓ స్థానిక జర్నలిస్ట్ నేరుగా దౌత్యవేత్తలను ఉద్దేశించి 'ప్రధాని మోదీ మీడియా సమావేశాలు ఎందుకు నిర్వహించరని ప్రశ్నించారు. దీనికి భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి, ప్రముఖ దౌత్యవేత్త రుద్రేంద్ర టాండన్ అత్యంత చాకచక్యంగా స్పష్టమైన సమాధానమిచ్చారు. జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ స్పందిస్తూ.. ప్రధాని రాజకీయ వ్యూహాలను ఒక ప్రభుత్వ అధికారిగా తాను ప్రశ్నించలేనని చెప్తూనే, భారతీయ రాజకీయాల నేపథ్యాన్ని వివరించారు. 'ప్రధాని మోదీ పక్కా భారతీయ రాజకీయవేత్త. సాధారణంగా భారతీయ నాయకులు తమ ఓటర్లతో నేరుగా సంబంధాలు కలిగి ఉండటానికే ఇష్టపడతారు. మధ్యవర్తులు లేదా మీడియా ద్వారా ప్రజలతో మాట్లాడటం కంటే, నేరుగా ప్రజలకే తమ సందేశాన్ని చేరవేయాలని భావిస్తారు' అని టాండన్ పేర్కొన్నారు. ప్రజలు ఆయన విధానాన్ని ఆదరించబట్టే వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చారని దౌత్యవేత్త స్పష్టం చేశారు. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల్లో ఇలాంటి ప్రశ్నలు రావడం ఇదేం మొదటిసారి కాదు. గత మేలో నార్వే రాజధాని ఓస్లో పర్యటన సందర్భంగా కూడా అక్కడి ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌తో కలిసి మోదీ సంయుక్తంగా మీడియా ముందుకు వచ్చినప్పుడు.. హెల్ లింగ్ అనే నార్వేజియన్ జర్నలిస్ట్ ప్రధాని మోదీని ఉద్దేశించి 'మీరు జర్నలిస్టుల ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వరు?' అని బహిరంగంగా అడిగారు. అప్పట్లో ఈ అంశం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది.

# షాబాద్ పరిధిలో కనీవినీ ఎరుగని దారుణం

**ఆరుగురని దారుణంగా హత్య చేసిన సైకో**
**పోక్సో కేసు పెట్టారని ముగ్గురి హత్య**
**విచిత్రంగా భార్యా ఇద్దరు పిల్లల నరికివేత**
**అనంతరం గ్రామం నుంచి పరార్**
**నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు**
**సైకోను పట్టుకోవాలంటూ గ్రామస్థుల ఆందోళన**

**రంగారెడ్డి,జూలై11(జై భీమ్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. పోక్సో కేసులో జైలు నుంచి వచ్చిన ఓ కిరతాకుడు నరమేథం సృష్టించాడు. ఏకంగా ఆరుగురిని దారుణంగా నరికి చంపాడు. ఆరుగురు హత్యకు గురైన ఘటన కలకలం సృష్టించింది. షాబాద్ మండల కేంద్రంలోని దైవాలగూడలో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్‌కుమార్ (28) అనే దుర్మార్గుడు ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్ కుమార్ కట్టుకున్న భార్య, ఇద్దరు కుమారులతో పాటు, తనపై పోక్సో కేసు పెట్టిన మైనర్ బాలిక, ఆమె తల్లి లక్ష్మీ, నాయనమ్మ రుక్కమ్మలను కత్తితో నరికి చంపాడు. మొదట షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలో ఉన్న మైనరు బాలిక (17)ఇంట్లోకి ప్రవేశించి.. ఆమెను బలవంతంగా లాక్కెళ్లే క్రమంలో బాలిక తల్లి, నాయనమ్మ అడ్డు పడ్డారు. నిందితుడు వారిద్దరినీ కత్తితో పొడిచి చంపాడు. అనంతరం బాలికను దైవాల గూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు సమీపంలోకి తీసుకెళ్లి పీక కోసి హత్య చేశాడు. అనంతరం దైవాలగూడలోని తన ఇంటికొచ్చి భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు. ఆ తర్వాత తండ్రి అరుణ్ కుమార్‌కు ఫోన్ చేసి నేనే ఆరుగురిని చంపాను, నేను కూడా చనిపోతున్నానని చెప్పాడు. దీంతో అరుణ్‌కుమార్ పోలీసులకు సమాచారం అందించారు. షాబాద్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనాస్థలిని ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్ జోషి పరిశీలించారు. బాలికను వేధించాడని ఆమె తల్లి మే 16న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదు చేసి రాజ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. బెయిల్‌పై తిరిగొచ్చిన నిందితుడు.. అర్ధరాత్రి ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందితుడు రాజ్‌కుమార్.. ఏడేళ్ల క్రితం సరితను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అయినా భార్యను ఇద్దరు పిల్లలను కూడా చంపడం అతని సైకో మనస్తత్వానికి నిదర్శనంగా చూడాలి. ఆరుగురి హత్య కేసులో మృతుల బంధువుల ఆందోళనతో షాబాద్‌లో ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలంటూ షాబాద్–కంది రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయకపోతే మరొకరి ప్రాణం తీస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడు రాజ్‌కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ఏడు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్ జోషి తెలిపారు. నిందితుడు భార్య, పిల్లలను కూడా హత్య చేయడం పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురి చేసిందని సీపీ తెలిపారు.



# భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

**ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుంది**
**ప్రవాస భారతీయలు కృషి ఇందుకు ప్రధాన కారణం**
**న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ**

**ఆక్లాండ్,జులై 1(జై భీమ్ న్యూస్):**

భారత్–న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభిం చేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్‌ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు. నాడు ఓ న్యూజిలాండ్ వాసి తనకు మఫ్లర్, టోపీ, గ్లౌజులు కానుకగా ఇచ్చిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆ మఫ్లర్‌ను ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరుచుకున్నానని, అందులో న్యూజిలాండ్ దేశీయుల ప్రేమనూ అంతే ఆప్యాయంగా కాపాడుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సహా ప్రభుత్వ ప్రతినిధులు, లేబర్ పార్టీ నాయకులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్–న్యూజిలాండ్ బంధాలకు అక్కడి అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఎన్‌ఆర్‌ఐల పాత్ర కీలకమని స్పష్టం చేశారు.

# ఆరుగురిని చంపి నరరూప రాక్షసుడు

**బాలికను బలవంతంగా కారులో తరలింపు**
**సిసిటివీల్లో రికార్డు అయిన దృశ్యాలు**

**రంగారెడ్డి,జూలై11(జై భీమ్ న్యూస్):**

పోక్సో కేసు పెట్టారనే కక్షతో రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన ఆరుగురి హత్యల కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మైనర్ బాలికను నిందితుడు రాజ్‌కుమార్ బలవంతంగా ఇంటి నుంచి కారులో తీసుకెళ్తున్న దృశ్యాలు బయటకొచ్చాయి. దీనికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్‌కుమార్‌పై మే 16వ తేదీన పోక్సో కేసు నమోదైంది. మైనర్ బాలిక (17)ను వేధించాడని ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మే 26వ తేదీన అరెస్టు చేసి జైలుకు పంపించారు. అయితే శుక్రవారం అతను జైలుపై విడుదలయ్యాడు. ఈ క్రమంలో రాత్రి 11 గంటల సమయంలో మైనర్ బాలిక ఇంటికి వెళ్లాడు. షాబాద్ పీఆర్‌ఆర్ స్టేడియం సమీపంలోని మైనర్ బాలిక (17) ఇంట్లోకి ప్రవేశించి, ఆమెను బలవంతంగా లాక్కెళ్లే క్రమంలో బాలిక తల్లి లక్ష్మీ, నాయనమ్మ రుక్కమ్మ అడ్డుపడ్డారు. దీంతో వారిద్దరినీ కత్తితో పొడి చంపాడు. అనంతరం బాలికను దైవాలగూడ సమీపంలోని చెరువు దగ్గరకు తీసుకెళ్లి పీకకోసి హత్య చేశాడు. శనివారం తెల్లవారుజామున ఒంటి గంట ప్రాంతంలో తన ఇంటికి వెళ్లిన రాజ్‌కుమార్.. కట్టుకున్న భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్(4), దైవీక్షిత్(2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు. అనంతరం తండ్రి అరుణ్ కుమార్‌కు ఫోన్ చేసి అందర్నీ చంపేశానని.. తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని రాజ్ కుమార్ చెప్పాడు. అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో అరుణ్ కుమార్ వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. కాగా, పోలీసుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఆరు హత్యలు జరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.



# షాబాద్ మండలంలో ఉద్రిక్తత

**దైవాలగూడకు వెళుతున్న బిఆర్ఎస్ నేతల అరెస్ట్**

**రంగారెడ్డి,జూలై11(జై భీమ్ న్యూస్):**

పోక్సో కేసు పెట్టారనే కక్షతో రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ క్రమంలో బాధిత కుటుంబసభ్యులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. షాబాద్ మండలం దైవాలగూడకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని చేవెళ్ల వదవ్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పట్నం నరేందర్ రెడ్డిని శంకర్‌పల్లి వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఇక పటోళ్ల కార్తీక్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. 2018లో సరిత అనే మహిళను రాజ్‌కుమార్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు. అయినప్పటికీ మరో మైనర్ బాలికను ప్రేమ పేరుతో రాజ్‌కుమార్ వేధించసాగాడు. ఈ విషయం తెలిసిన బాలిక తల్లి ఆమెను కాలేజీకి పంపించకుండా ఇంట్లోనే ఉంచింది. ఈ క్రమంలో ఒకసారి పరీక్షల కోసం బాలిక కాలేజీకి వెళ్లినప్పుడు.. ఆమెను బలవంతంగా లాక్కెళ్లేందుకు యత్నించాడు. అప్పుడు ఆమె తల్లి చాకచక్యంగా వ్యవహరించి నిందితుడి నుంచి బాలికను తప్పించింది. అప్పటి నుంచి బాలికపై రాజ్‌కుమార్ పలుమార్లు బెదిరింపులకు పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. మీ నాన్నను ఎలా చంపేశారో.. మిమ్మల్ని కూడా అలాగే చంపేస్తానని బాధితురాలి కుటుంబాన్ని గతంలో బెదిరించాడని అంటున్నారు. అయితే నిందితుడు బహిరంగంగా తిరుగుతూ బెదిరింపులకు పాల్పడుతున్నా.. పోక్సో కేసు నమోదైనప్పటికీ బాలికకు ఎలాంటి రక్షణ కల్పించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల నిర్లక్ష్యమే ఈ ఉదందతానికి ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు. గతంలో భూతగాదాలో ఇద్దరిని బెదిరించినందుకు రాజ్‌కుమార్‌పై గతంలోనే రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు సమాచారం. మరోవైపు పోక్సో కేసులో కేవలం ఏడేళ్లు మాత్రమే శిక్షపడేలా తేలికపైన సెక్షన్లను పోలీసులు జత చేయడం కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనివల్ల కేవలం రూ.20వేల పూచీకత్తుతో రెండు నెలల్లోనే బెయిల్ వచ్చిందని.. దీనివల్లే బయటకు వచ్చిన రాజ్‌కుమార్ ఆరుగురిని కిరాతంగా హత్య చేశాడని స్థానికులు మండిపడుతున్నారు.

## వియత్నాం ప్రమాద ఘటనపై లోకేశ్ ఆరా

అమరావతి,జులై 1(జై భీమ్ న్యూస్): వియత్నాంలో పర్యాటక బోటు బోల్తా పడిన ఘటనలో ఏపీ వాసులు మృతి చెందిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వియత్నాంలోని భారత ఎంబసీ అధికారులతో మాట్లాడారు. భాధితులకు తక్షణ సాయం అందేలా చూడాలని కోరారు. ప్రమాదంలో చిక్కుకున్న తెలుగువారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు దిల్లీలోని ఏపీ భవన్ అధికారులతోనూ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వియత్నాంలోని భారత ఎంబసీతో మాట్లాడుతున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో బాధితులకు సాయం అందించాలని లోకేశ్ సూచించారు. బాధితుల సమాచారం కోసం అక్కడి ప్రభుత్వం కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. 84 362817930, 84 915523714, 84 334520414, 84 913089165 నంబర్లలో సంప్రదించాలని కోరింది. పడవ ప్రమాద ఘటనలో మొత్తం 15 మంది మృతి చెందగా.. 21 మంది అస్వస్థతకు గురయ్యారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

# నరహంతకుడిని పట్టుకోండి

**పోలీస్ స్టేషన్ ముందు గ్రామస్థుల ధర్నా**
**ఎమ్మెల్యే కాలే యాదయ్యను నిలదీసిన ప్రజలు**
**ఎస్ఐ సస్పెన్షన్.. నిందితుడి ఆచూకీ కోసం 2లక్షల రివార్డు**

**రంగారెడ్డి,జులై 11(జై భీమ్ న్యూస్) :**

రంగారెడ్డి జిల్లాలో ఆరుగురిని హత్య చేసిన నిందితుడిని అప్పగించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఆందోళనకారులు అడ్డుకున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. పోలీసుల వైఖరిని ఖండిస్తూ స్థానికులు నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి షాబాద్ పీఎస్ వద్దకు చేరుకుని ఆందోళనకారులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. షాబాద్‌లో బాధితులను కలిసి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సంఘీభావం తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఐ, ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల బంధువులు షాద్‌నగర్–కంది రహదారిపై బైఠాయించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. ఇదిలావుంటే ఆరుగురు దారుణ హత్యకు గురైన ఘటనపై పోలీసులు కీలక ప్రకటన చేశారు. నిందితుడు రాజ్‌కుమార్‌పై రూ.2 లక్షల రివార్డు ప్రకటించారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి ఈ మొత్తాన్ని అందజేస్తామన్నారు. ఈ ఘటనలో షాబాద్ ఎస్సై రమేశ్‌ను సస్పెండ్ చేసినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వెల్లడించారు. ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామన్నారు. మరోవైపు పరారీలో ఉన్న నిందితుడి కోసం 10 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, టోల్‌ఎ÷–లాజా వివరాల ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేశారు. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్ కుమార్ కట్టుకున్న భార్య, ఇద్దరు కుమారులతో పాటు, తనపై పోక్సో కేసు పెట్టిన మైనర్ బాలిక, ఆమె తల్లి లక్ష్మీ, నాయనమ్మ రుక్కమ్మలను కత్తితో నరికి చంపిన విషయం తెలిసిందే. అనంతరం బాలికను దైవాల గూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు సమీపంలోకి తీసుకెళ్లి పీక కోసి హత్య చేశాడు. అనంతరం దైవాలగూడలోని తన ఇంటికొచ్చి భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు.

# కాలం తెచ్చిన కారుకు కాదు...కాంగ్రెస్ కరువు

**గోదావరిలో నీళ్లు ఉన్నా ఉపయోగించుకోని దరిద్రం**
**కావాలనే నీటిని వృధాగా వదులుతున్నారు**
**మీడియా సమావేశంలో మరోమారు కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,జులై11(జై భీమ్ న్యూస్):**

ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 2022 వరదల ఫోటోలు చూపి కన్నెపల్లి మునిగిందని అడ్డమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒకవైపు నీళ్లు లేక రైతులు ఏడుస్తుంటే.. రేవంత్ రెడ్డి ఏమో మా మీద కోపంతో నీళ్లు ఉన్నా కూడా ఇవ్వడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఎక్కడా నీళ్లు లేకపోయినా కన్నెపల్లిలో మాత్రం నీళ్లు ఉన్నాయని.. మేడిగడ్డను ముట్టకుండా కన్నెపల్లి నుండి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు అన్ని జలాశయాలు నింపొచ్చునని కేటీఆర్ వివరించారు. రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసి అయినా సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి అని కేటీఆర్ హితవు పలికారు. మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసింది. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీళ్లు ప్రవహిస్తున్నాయి, కానీ 94 మీటర్లకే పంపులు ఆన్ చేయవచ్చు. మరో 100 రోజులు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుంది. 100 రోజుల్లో రోజుకి 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల లిఫ్ట్ చేస్తే, గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉందని ప్రభుత్వానికి రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. మా మీద కక్షతో రైతుల నోట్లో మట్టి కొట్టకు.. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేసే కుట్రలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా వాళ్లని ఆగం చేయకు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ కోరారు. గోదావరిలో కళ్ల ముందు లక్ష క్యూసెక్కుల నీళ్లు వరదలాగా కిందకి పోతుంటే అక్కడ ఎత్తిపోయడానికి నీళ్లు లేవు అన్నవాడు బుర్రతక్కువ వాడా..? లేదా రైతుల కోసం ఈ పని చేయమన్నోడు బుర్రతక్కువ వాడా..? అని కేటీఆర్ అన్నారు. కన్నెపల్లి వద్ద 93 మీటర్ల నుండే నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంటే.. రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న రేవంత్ రెడ్డి బుర్రతక్కువ వాడివో కాదో చెప్పాలన్నారు. అలాగే మేడిగడ్డ వద్ద 97 మీటర్ల ఎత్తులో నీళ్లు పోతుంటే కళ్లు ఉండి చూడలేని నువ్వు బుర్రతక్కువ వాడివా.. లేదా వాస్తవాలు చూపించే మేము తెలివి లేనివాళ్లమో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం వల్ల మునిగే భద్రాచలాన్ని పట్టుకొని మేడిగడ్డ వల్ల మునిగిపోతుంది అంటున్న నీకు బుర్రలేదు.. అంటూ మండిపడ్డారు. రైతాంగం మొత్తం కన్నెపల్లి నుండి నీళ్లు ఇవ్వమంటే పట్టించుకోని వాడిని బుర్రతక్కువ వాడు అనాలా లుచ్చా అనాలా..? అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. గురువు కోసం నీళ్లు కిందకి వదులుతున్నావా..? అని రైతులు అడిగితే దానికి సమాధానం చెప్పే దమ్ము లేని దద్దమ్మ అనాలా, దరిద్రుడు అనాలా, ఏమనాలో చెప్పాలని కేటీఆర్ అడిగారు.

## సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

హైదరాబాద్,జులై 1(జై భీమ్ న్యూస్):సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ కెమికల్ మెకానికల్ పాలిషింగ్ ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ–వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శనివారం ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శీధర్ బాబు తెలిపారు. సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శీధర్ బాబు వెల్లడించారు.

జై భీమ్ POWER OF PEOPLE

# మరో ప్రేమ కథాచిత్రం హృదయ మురళి





తమిళ హీరో అథర్వ 'హృదయం మురళి' అనే అనువాద చిత్రంతో బాక్సాఫీస్ బరిలో నిలిచారు. మనసులోని ప్రేమను బయటకు చెప్పలేని హృదయ (అథర్వ) అనే కుర్రాడి కథ ఇది. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన అతణ్ని మామయ్య (నట్టి సుబ్రహ్మణ్యం) అన్నీ తానై పెంచి పెద్ద చేస్తాడు. చిన్నప్పుడు స్కూల్లో తన ఇంగ్లీష్ టీచర్ గీత (జోనితా గాంధీ)పై పుట్టిన అమాయకపు క్రష్ నుంచి.. ట్యూషన్‌లో సమంత (ప్రీతి ముకుందన్).. కాలేజీ రోజుల్లో అముద (కయాదు).. ఇలా హృదయ జీవితంలో వివిధ దశల్లో పలు ప్రేమకథలుంటాయి. ప్రతి ఒక్కర్నీ గాఢంగా ప్రేమించినా.. మనసులోని ప్రేమను వ్యక్తపరచలేకపోతాడు. అయితే అదితి (మాళవిక మోహనన్)తో పెళ్లి పీటలెక్కడానికి పదిరోజుల సమయం ఉందనగా.. తన మనసులో దాగి ఉండిపోయిన ప్రేమని వ్యక్తపరిచేందుకు ఫ్రెండ్స్‌తో కలిసి న్యూయార్క్‌కి బయలుదేరుతాడు హృదయ. మరి ఆ తర్వాత ఏమైంది? సరిగ్గా పెళ్లికి ముందు తన గత ప్రేమ జ్ఞాపకాల్ని వెతుక్కుంటూ హృదయ ఎవరి దగ్గరకి వెళ్లాడు? ఈ ప్రయాణంలో తాను కోరుకున్నట్లుగా నిజమైన ప్రేమని దక్కించుకున్నాడా? సమంత, అముద, అదితిల్లో ఎవరితో కలిసి పెళ్లి పీటలెక్కాడు? అన్నది మిగిలిన కథ. వన్ సైడ్ లవ్‌స్టోరీస్ వెండితెరకు కొత్తేమీ కాదు. అయితే వీటిలో మనసులోని ప్రేమను బయట పెట్టలేక ఒంటరి ప్రేమికులుగా మిగిలిన ప్రేమకథలెప్పుడూ ప్రత్యేకమే. ఈ 'హృదయం మురళి' కూడా ఆ కోవకు చెందిన చిత్రమే. అయితే దీన్ని 90ల నాటి నోస్టాల్జియా మూమెంట్స్‌తో ముడిపెట్టి.. పాత జ్ఞాపకాల్ని గుర్తు చేస్తూ.. ఈతరం ప్రేక్షకులకూ కనెక్ట్ అయ్యేలా వినోదాత్మకంగా తీర్చిదిద్దిన తీరు ఆద్యంతం అలరిస్తుంది. మనసులోని ప్రేమను బయటకు చెప్పలేని ప్రేమికుడిగా హృదయ పాత్రలో అథర్వ ఒదిగిపోయాడు. ఆద్యంతం చక్కని నటనతో కట్టిపడేశాడు. ప్రీతి ముకుందన్ తెరపై అందంగా కనిపిస్తూనే.. చక్కటి అభినయాన్ని చూపించే అవకాశం దొరికింది. ఆమె పాత్రకి ఇచ్చిన ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. అముదగా కయాదు కనిపించినంత సేపూ అలరిస్తుంది. తమన్, నిహారిక, ద్రవిడ్ తదితరుల పాత్రలు కథని ముందుకు తీసుకెళ్లడంలో తమ వంతు పాత్ర పోషించాయి. నేపథ్య సంగీతం సినిమాకి తగ్గట్లుగా కుదిరింది. విజువల్స్, నిర్మాణ విలువలు బాగున్నాయి.

# మురుగన్ నేపథ్యంలో చిత్రాల నిర్మాణం

## తెలుగు, తమిళంలో కార్తికేయుడి నేపథ్యంలో సినిమాలు

దక్షిణాది సినీ పరిశ్రమలో దైవిక, పురాణ గాథల నేపథ్యానికి నయా క్రేజ్ మొదలైంది. ఒకప్పుడు పౌరాణిక కథలకు కేరాఫ్ అడ్రస్‌గా కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలు మళ్లీ అదే బాట పట్టినట్లు తెలుస్తున్నాయి. ప్రస్తుతం తమిళ, తెలుగు సినీ రంగాలలో లార్డ్ మురుగన్ (సుబ్రమణ్య స్వామి) కాన్సెప్ట్ ఒకవైపు భారీ ట్రెండ్‌గా మారుతోంది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రముఖ దర్శకులు, అగ్ర హీరోలు మురుగన్ బ్యాక్‌డ్రాప్‌లో ప్రతిష్టాత్మక చిత్రాలను ప్రకటించడం సోషల్ మీడియా వ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ట్రెండ్‌ను మొదటిగా కోలీవుడ్ హీరో శివకార్తికేయన్ ప్రారంభించాడు అని చెప్పవచ్చు. శివకార్తికేయన్ పుట్టినరోజు పురస్కరించుకుని విడుదలైన ఒక గ్లింప్స్ ఇటీవలే అందరి దృష్టిని ఆకర్షించింది. శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో లోకనాయకుడు కమల్ హాసన్ భారీ నిర్మాణంలో, శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'సేయోన్' అనే చిత్రం ఈ మురుగన్ సెంటిమెంట్‌కు పునాది వేసింది. తమిళ ప్రాచీన సంస్కృతి, సాహిత్యంలో కార్తికేయుడిని 'సేయోన్' అని పిలుస్తారు. ఈ చిత్ర గ్లింప్స్‌లో శివకార్తికేయన్ విరుమాండి స్వామి పూనకం వచ్చినట్లుగా, అత్యంత ఊరమాస్ లుక్‌లో పల్లెటూరి జాతర నేపథ్యంలో కనిపించి అభిమానులను అలరించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ యాక్షన్ డ్రామాను అక్టోబర్ లో గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ మరియు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఒక భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ అనౌన్స్ అయింది. ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్ విస్తృతంగా ప్రచారంలో ఉంది. దీంతో ఈ ప్రాజెక్ట్ కూడా మురుగన్ జీవితంపై రాబోతుండడంతో టాలీవుడ్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఈ సినిమా ప్రకటన సమయంలో నిర్మాత నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ తీవ్ర వివాదానికి దారితీసింది. మురుగన్ స్వామి 'ఉత్తరాదిన జన్మించాడు.. దక్షిణాదిన పూజించబడుతున్నాడు' అంటూ ఆయన పేర్కొన్న వ్యాఖ్యలపై తమిళనాడులో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తమిళులు తమ ప్రాచీన దేవుడైన 'తమిళ్ కడవుల్' (తమిళ దేవుడు) మురుగన్‌ను ఉత్తరాది మూలాలతో ముడిపెట్టడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఎన్టీఆర్ సినిమాపై ఈ రకమైన రాజకీయ, ప్రాంతీయ దుమారం రేగుతున్న తరుణంలోనే, ధనుష్ మరియు వెట్రిమారన్ కాంబినేషన్‌లో 'తమిళ్ మురుగన్' ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్‌లో ధనుష్ ఒక భారీ ఏనుగుపై గంభీరంగా కూర్చొని, చేతిలో మురుగన్ స్వామి యొక్క శక్తివంతమైన ఆయుధం 'వేల్' (ఈటె) పట్టుకుని, ఒక భారీ సైన్యం ముందు తమిళ ప్రజలకు, ఆ నేలకూ రక్షకుడిగా కనిపించారు. అయితే ఒకప్పుడు భక్తిరస చిత్రాలుగా వచ్చిన దేవుళ్ల కథలు, ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో భారీ బ్జడెట్ యాక్షన్ డ్రామాలుగా, అలాగే ప్రాంతీయ అస్తిత్వానికి ప్రతీకలుగా మారుతున్నాయి.



# భాగ్యశ్రీ బోర్సే.. భావోద్వేగం

'లెనిన్'లో అఖిల్‌కు జోడీగా భారతి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా కోసం టీమ్ ఎంతో కష్టపడిందని ఆమె తెలిపారు. తాజాగా ఈ చిత్రం సక్సెస్‌మీట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. తన అభిమానులు తనను నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నారని ఈ చిత్రబృందంతో పాటు వాళ్లందరి వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ తనకు కర్మభూమి అని చెప్పారు.




# 24న రామాయణ ట్రైలర్ విడుదల

భారతీయ చిత్ర పరిశ్రమ చరిత్రలోనే భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ'. విడుదలకు ముందే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఇదీ ఒకటి. ఈ మూవీలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించింది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. కొన్ని వేల సంవత్సరాలుగా ధర్మం, మర్యాద, ధైర్యం, కరుణ అనే ఆదర్శాలతో 'రామాయణం' ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది. మన నాగరికతకు అద్దం పట్టే ఈ గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేయబోతున్నాం అని ఇన్‌స్టాలో చిత్రబృందం పోస్ట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవితో పాటు పలువురు అగ్ర తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తీస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు.




# ఓ సుకుమారి ట్రైలర్ విడుదల

మసూద', 'పరేషాన్' చిత్రాలతో వైవిధ్యమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న తిరువీర్, టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'ఓ సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్ గుడ్ మ్యూజికల్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ, ఆ తర్వాత వారి జీవితాల్లో వచ్చే మలుపుల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. తిరువీర్ తన మార్క్ సహజ నటనతో ఆకట్టుకోగా, ఐశ్వర్య రాజేష్ మరోసారి నటన ప్రాధాన్యమున్న పాత్రలో మెరిశారు. భరత్ మంచిరాజు అందించిన స్వరాలు, నేపథ్య సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సున్నితమైన భావోద్వేగాలు, చక్కటి వినోదంతో కూడిన ఈ చిత్రం జూలై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.